కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ బుధవారం 19 ఫిబ్రవరి 2025

సంపుటి: 14, సంచిక: 319 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam





## భారత్‌లోకి టెస్లా ఆగమనం

రిక్రూట్‌మెంట్ ప్రారంభిస్తున్నట్లు వెల్లడి

2




## హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం

సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని ఆదేశం

2



2

## పకడ్బందీగా భూ భారతి

పొంగులేటి

# కృష్ణా జలాలను దోపిడి చేస్తున్న ఏపీ

### కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలి



- సాగునీటి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు సమకూర్చాలి
- కృష్ణా ట్రిబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ చూపాలి
- కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం
- మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలి
- ఎన్డీఎస్‌ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి ప్రభుత్వానికి కార్యాచరణ సూచించాలి
- రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రుల సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్): కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగ కుండా కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఏపీ ప్రభుత్వం కృష్ణాజలాలను అక్రమంగా తరలిస్తోందని, కేంద్రం అడ్డుకోవాలన్నారు. జయపురలో కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదలశాఖ మంత్రుల సమా వేశంలో పాల్గొన్న ఉత్తమ్, నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కిం చేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరారు. మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలి. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. మూసీ వెంట ట్రంక్, సీవరేజ్ నెట్ వర్క్ కోసం రూ. 4వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ. 6వేల కోట్లు ఇవ్వాలని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకొని తెలంగాణకు న్యాయం చేయాలన్న ఉత్తమ్. పాలమూరు – రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతారామసాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల పక్రియ త్వరగా పూర్తి చేయా లని డిమాండ్ చేశారు. పనులు కొనసాగుతోన్న సాగునీటి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు సమకూర్చాలని, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీతకు అయ్యే వ్యయాన్ని కేంద్రమే భరించాలని కోరారు. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి ఎన్డీఎస్‌ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన కార్యాచరణ సూచించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.




## సెక్యూర్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

నేరాల తీరు పూర్తిగా మారిపోయింది

సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం

సైబర్ నేరాల ఆట కట్టుకు 7 కొత్త పోలీసు స్టేషన్లు

షీల్డ్ 2025లో కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్): నేరాల శైలీ మారుతోంది, దానికి అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి అన్నారు. సైబర్ నేరాల పరిష్కారం కోసం హెచ్‌ఐసిసిలో ఏర్పాటు చేసిన 'షీల్డ్ 2025'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో



## బీజేపీని ఎదుర్కొనే శక్తి ఎవరికీ లేదు

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

ఖమ్మం ఫిబ్రవరి 18(నిఘా న్యూస్): ఖమ్మం,వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డిని మొదటి ..మిగతా 2లో



2

## జైలులో వంశీని పరామర్శించిన జగన్

## పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీం

డ్రిప్, తుంపర సేద్య పరికరాల అందించేందుకు సిద్ధం

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్ ఫిబ్రవరి 18(నిఘా న్యూస్): తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పనుంది. పంటల రక్షణ కోసం కొత్త స్కీం తీసుకురానుంది. దీంతో పాటు, రైతుల అవసరాలకు సంబంధించిన పరికరాలను అందించే యోచనలో సర్కార్ ఉన్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అడవి జంతువులు, కోతుల నుండి పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీంను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అంతేకాకుండా, ..మిగతా 2లో



రాజకీయ ప్రయోజనాల కోసమే.....

## కేటీఆర్ దీక్షలు

రాష్ట్రంలో వందశాతం సక్రమంగా కులగణన మీడియాతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి18(నిఘా న్యూస్): రాజకీయ పార్టీలు చెబితే రైతులు ధర్నాలు చేయరని శాసనమండలిలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వం 100 శాతం కులగణన సర్వే పర్ఫెక్ట్ చేసిందని తెలిపారు. అసలు కులగణన మీద బీసీల జనాభాపై లెక్క ఎక్కడ ఉంది. దేశంలోనే ఇదే మొదటిసారి బీసీ కులగణ చేసిందని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్ చాట్ నిర్వహించారు. కేటీఆర్ ..మిగతా 2లో





## ఎన్నికల ప్రధానాధికారిగా జ్ఞానేష్ కుమార్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్): భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయనతోపాటు ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషిని నియమించారు. అంతకుముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నూతన కమిటీ నియామకం చేస్తున్నదని, సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే వరకు ఓపిక పట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయినప్పటికీ నూతన సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గుచూపింది. 2029 జనవరి 26 వరకూ ఆయన సిఇసిగా కొనసాగనున్నారు. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. జ్ఞానేష్‌కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. అంతకుముందు ఆయన హెూం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలోని సహకార, ..మిగతా 2లో

# త్వరలో పుతిన్‌తో ట్రంప్ భేటీ



రష్యా ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చలు

వాషింగ్టన్ ఫిబ్రవరి 18(నిఘా న్యూస్): త్వరలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అవుతానని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. కొన్ని రోజుల్లో అమెరికా-రష్యా మధ్య సౌదీ అరేబియాలో ఉక్రెయిన్‌పై శాంతి చర్చలు జరగనున్నాయి. అయితే ఉక్రెయిన్ లేకుండానే ఈ చర్చలు చేపడతున్నారంటూ వస్తున్న విమర్శలపై ట్రంప్ స్పందించారు. యుద్ధాన్ని ముగించే ఏ చర్చల్లోనైనా జెలెన్‌స్కీ భాగస్వామి అవుతారని ట్రంప్ వివరణ ఇచ్చారు. అంతే కాదు. చాలా తొందరలో రష్యా అధినేతతో తాను భేటీ కానున్నట్లు చెప్పారు. ఆయన డెటోనా రేసులో పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'కచ్చితమైన సమయం ..మిగతా 2లో

## ఏపీలో వీసీల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్ నజీర్

అమరావతి ఫిబ్రవరి18(నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని పలు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ నియమితులయ్యారు. రాజశేఖర్ ప్రస్తుతం ఐఐటీ ఖరగ్‌పూర్‌లో మ్యాథ్స్ ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. కాకినాడ జేఎన్టీయూ వీసీగా ..మిగతా 2లో





## కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

తర్పణాలు వదిలి వస్త్ర దానం చేసిన పవన్

ప్రయాగ్‌రాజ్ ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సమేతంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించారు. మహా కుంభమేళాలో పాల్గొన్న ఆయన కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులిచ్చారు. ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు అకీర నందన్ కూడా ..మిగతా 2లో


## కుంభమేళాకు 55 కోట్లు దాటిన భక్తులు

అంచనాలకు మించి వస్తున్న భక్తులు


2

# భారత్‌లోకి టెస్లా ఆగమనం

## రిక్రూట్‌మెంట్ ప్రారంభిస్తున్నట్లు వెల్లడి



న్యూఢిల్లీ ఫిబ్రవరి18 (నిఘా న్యూస్): భారత ఈవీ మార్కెట్‌లో ప్రవేశించాలని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న టెస్లా సంస్థ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో సిబ్బంది నియామకాలను ప్రారంభించింది. ఢల్లీ, ముంబ్కై నగరాల్లో వివిధ పోస్టుల్లో ఉద్యోగాల భర్తీ చేస్తున్నట్టు లింక్డ్‌ఇన్ వేదికగా ప్రకటించింది. దీంతో టెస్లా రాక ఖాయమైంది. ఇటీవలే ప్రధాని మోడీ, ఎలన్ మస్క్ మధ్య చర్చలు సాగాయి. తరవాత ఈ ప్రకటన వెలువడింది. టెస్లా ప్రకటన ప్రకారం, సర్వీస్ టెక్నీషియన్, సలహాదారు పోస్టులు వంటి వాటికి ఢల్లీ, ముంబ్కై నగరాల్లో నియామకాలు చేపడుతోంది. మగిలిన పోస్టులకు నియామకాలు ముంబ్కైలో చేపడుతోంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత మోదీతో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టెస్లా భారత్‌లో నియామకాలు ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. టెస్లా సంస్థ కొన్నేళ్లుగా భారత విపణిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. 40 వేల డాలర్లకు పైబడిన ఖరీద్కైన కార్లపై భారత్ ఇప్పటివరకూ 110 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీని విధించింది. ఇటీవల దీన్ని 70 శాతానికి తగ్గించింది. భారత ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ చ్కైనాతో పోలిస్తే చిన్నదే అయినా టెస్లాకు ప్రస్తుత పరిస్థితుల్లో కీలకంగా మారింది. భారత్‌లో గతేడాది లక్ష యూనిట్ల విద్యుత్ కార్లు విక్రయం కాగా చ్కైనాలో ఈ సంఖ్య ఏకంగా 11 మిలియన్లు. అయితే, దశాబ్దం తరువాత తొలిసారిగా టెస్లా కార్ల అమ్మకాలు తగ్గాయి. దీనికి చెక్ పెట్టేందుకు భారత మార్కెట్‌లో ఎంట్రీకి టెస్లా ప్రయత్నిస్తోందని సమాచారం. ఇటీవల డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశం అనంతరం ప్రధాని మోదీ అమెరికాతో వాణిజ్యలోటుపై దృష్టి పెట్టేందుకు అంగీకరించారు. రక్షణ రంగ కొనుగోళ్ల పెంపు, ఎఫ్–35 యుద్ధ విమానాల డీల్ వంటివి తెరపైకి వచ్చాయి. ఇక ట్రంప్ కేబినెట్‌లో కీలకంగా మారిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. అయితే, మస్క్ వ్యక్తిగత హోదాలో మోదీని కలిశారా లేక అమెరికా ప్రభుత్వం తరుపున సమావేశమయ్యారా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు, ట్రంప్ ప్రభుత్వంలో మస్క్‌కు ప్రాధాన్యం పెరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ, ప్రభుత్వ అవసరాల మధ్య సరిహద్దు రేఖ చెరిగిపోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ఇటలీ ప్రభుత్వ కమ్యూనికేషన్ కోసం స్పేస్‌ఎక్స్ సేవలు వినియోగించు కునేందుకు చర్చలు జరుగుతున్నట్టు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. డొనాల్డ్ ట్రంప్‌తో ఇటలీ ప్రధాని సమావేశం అనంతరం ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.



# కుంభమేళాకు 55 కోట్లు దాటిన భక్తులు

## అంచనాలకు మించి వస్తున్న భక్తులు

ప్రయాగరాజ్ ఫిబ్రవరి 18(నిఘా న్యూస్): ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతోన్న కుంభమేళాకు ఊహించని రీతిలో భక్తులు తరలివస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం పాల్గొనలేదని పేర్కొంది. దేశ విదేశాల నుంచి భారీగా సామాన్యులు, ప్రముఖులు తరలి వచ్చి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. జనవరి 13న మొదల్కైన ఈ ఆధ్యాత్మిక సంబరం ఫిబ్రవరి 26వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. భారత్‌లోని 110 కోట్ల మంది సనాతనుల్లో దాదాపు సగం మంది పవిత్ర గంగానదిలో స్నానం ఆచరించారని తెలిపింది. ఫిబ్రవరి 26నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తొలుత కుంభమేళాకు 45 కోట్ల మంది మాత్రమే వస్తారని అంచనా వేయగా, ఊహించని రీతిలో భక్తులు పోటెత్తుతుండటం గమనార్హం. ఫిబ్రవరి 14 నాటికే 50 కోట్ల మార్కును అధిగమించి తాజాగా 55 కోట్ల మార్కును చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు రాగా, మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30న రెండు కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ప్రభుత్వం పేర్కొంది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుంభమేళాలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. సంబంధిత ఫొటోను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. మహా కుంభమేళా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మత, ఆధ్యాత్మిక వేడుక అన్నారు. సనాతన సంప్రదాయం, వారసత్వానికి ఇదో గొప్ప ప్రతీకగా పేర్కొన్నారు. దేశం ఆరోగ్యంగా, సౌభాగ్యంగా ఉండాలని గంగామాతను ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే గడ్కరీ దంపతులు కూడా పుణ్యస్నానాలు ఆచరించారు.



# కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

మొదటి పేజీ తరువాయి...

తండ్రి వెంటే ఉన్నాడు. ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు పుణ్యస్నానం చేశారు. ఈ సందర్భంగా గంగానదికి పవన్ కళ్యాణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి పవన్ కళ్యాణ్ దంపతులు హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. ఇది మనందరికీ గొప్ప అవకాశం అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మనం భాష లేదా సంస్కృతి విషయంలో భిన్నంగా ఉండవచ్చు, కానీ ఒక మతంగా, మనం అంతా ఒక్కటే. మహా కుంభమేళాను నిర్వహించినందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ఇక్కడికి రావాలనేది చాలా దశాబ్దాలుగా నాకున్న అతిపెద్ద కోరిక. ఈరోజు, నాకు ఇక్కడికి వచ్చే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు. మహా కుంభమేళాలో భక్తుల ప్రవాహం ఏమాత్రం తగ్గడం లేదు. సోమవారం కూడా దాదాపు 1.35 కోట్ల మంది స్నానాలు చేశారు. ఇప్పటివరకు 54.31 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా నుండి భక్తులను వారి గమ్యస్థానాలకు చేర్చడానికి రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరోవైపు, మహా కుంభమేళా మీదుగా ప్రతి గంటకు 8 కి పైగా విమానాలు ఎగురుతున్నాయి. ఈ క్రమంలో విమానయాన సంస్థలు తమ ప్రయాణీకులకు ఏరియల్ వ్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాయి.



# పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీం

మొదటి పేజీ తరువాయి...

పామాయిల్‌తో పాటు ఇతర పంటలకు డ్రిప్, తుంపర సేద్య పరికరాలను అవసరం మేరకు రైతులకు అందించాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో పాటు.. రాష్ట్ర అవసరాలు తీర్చే విధంగా కూరగాయల సాగు పెంపునకు పెరి అర్బన్ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. జూన్ మొదటి వారంలోపు రాష్ట్రంలో మరో ఆయిల్ పామ్ కర్మాగారం అందుబాటులోకి రానుందని మరో రెండు ఫ్యాక్టరీల నిర్మాణ పనులు ఆరంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అలాగే మెకడమియా పంట సాగుకు అవసరమైన పరిస్థితులను అనువైన ప్రాంతాలను అధ్యయనం చేయాల్సిందిగా ఉద్యానశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రగతి చూపని ఆయిల్ పామ్ కంపెనీలపై చర్యలు ఆరంభించాలని, ఇప్పటికే విశ్వతేజ ఆయిల్ పామ్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం తాజాగా రైతు భరోసా నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే. మొత్తం మూడు ఎకరాల వరకు సాగులో ఉన్న భూములకు రైతు భరోసా నిధులు జమ చేశారు. మొదటగా ఒక ఎకరం ఉన్నవారికి, మరోసారి రెండు ఎకరాలు ఉన్నవారికి, ఈనెల 12న మూడు ఎకరాల ఉన్న రైతుల అకౌంట్లో రైతు భరోసా నిధులను జమ చేసింది.

# జైలులో వంశీని పరామర్శించిన జగన్



అమరావతి ఫిబ్రవరి 18(నిఘా న్యూస్): మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం విజయవాడ జ్కైలు వద్దకు వెళ్లారు. రిమాండ్ ఖ్కైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో జగన్ ములాఖత్ అయ్యారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సాక్షులను బెదిరించారన్న కేసులో వంశీ అరెస్ట్ అయి జ్కైలులో ఉన్న విషయం తెలిసిందే. జ్కైలులో వంశీని జగన్ పరామర్శించారు. జగన్‌తో పాటు వంశీని కలిసిన వారిలో తలశిల రఘురాం, వంశీ సతీమణి పంకజశ్రీ ఉన్నారు. అయితే మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినానికి విజయవాడ జిల్లా జ్కైలలోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ములాఖత్‌లో వంశీని పరామర్శించేందుకు జగన్‌తో కలిసి కొడాలి నాని, పేర్ని నాని పేర్లు ఇచ్చారు వైసీపీ నేతలు. అయితే వీరిద్దరు వంశీని పరామర్శించేందుకు అనుమతి నిరాకరించారు. భద్రతా కారణాలతో పేర్ని నాని, కొడాలి నానికి అనుమతి ఇవ్వలేమన్న జ్కైల్ అధికారులు స్పష్టం చేశారు. జగన్‌తో పాటు వంశీని కలిసేందుకు సింహాద్రి రమేష్‌ను మాత్రమే జ్కైల్లోకి వెళ్లేందుకు అనుమతించారు పోలీసులు. వంశీని పరామర్శించేందుకు జగన్ జిల్లా జ్కైలుకు వచ్చిన నేపథ్యంలో ఆ మార్గంలో ఎవరూ రాకుండా పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అనప్పటికీ వైసీపీ కార్యకర్తలు మాత్రం బారికేడ్లను తోసుకుని మరీ జ్కైలు గేటు వద్దకు చేరుకున్నారు.

# బీజేపీని ఎదుర్కొనే శక్తి ఎవరికీ లేదు

మొదటి పేజీ తరువాయి...

ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. మంగళవారం ఖమ్మంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 317 జీవోను సవరిస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి. ఉద్యోగులను నిండా ముంచాడని అన్నారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నా ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 317 జీవో కోసం కొట్లాడిన పార్టీ బీజేపీ అని గుర్తుచేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రూ.12 లక్షల వరకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టాల్సిన అవసరం లేకుండా వెసులుబాటు కల్పించిందని గుర్తుచేశారు. 2014లోపు నేషనల్ హైవేస్ ఎలా ఉన్నాయి. 2014 తరువాత నేషనల్ హైవేస్ ఎలా ఉన్నాయని అడిగారు. ఎయిర్ పోర్టులు అభివృద్ధి చేసింది బీజేపీ ప్రభుత్వం అని తెలిపారు. హామీ ఇస్తే తప్పకుండా నెరవేర్చే తత్వం బీజేపీ నేతల్లో ఉంటుందని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు, 66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా సరిగ్గా నెరవేర్చలేదని, హైడ్రా పేరుతో అమాయకులను రోడ్డుపాలు చేసిన పాపం కాంగ్రెస్‌దే అన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీకి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే రూ.1,50,000 కోట్ల నిధులు వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈటల రాజేందర్ చెప్పారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అవేమీ పట్టించుకోకుండా కేంద్రంపై నిందలు వేయడానికి చూస్తోందని మండిపడ్డారు. 70 ఏళ్ల పాలనలో 45 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం పాలించిందని వారి హయాంలో చేయలేని పనులను మోడీ చేసి చూపించారన్నారు. అందుకే దేశం మొత్తం మోడీ వైపు చూస్తోందని చెప్పారు. ప్రపంచంలో మోడీ తిరుగులేని నాయకుడిగా, భారత్ తిరుగులేని శక్తిగా అవతరించిందని అన్నారు.

# సెక్యూర్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...




ఆయన మాట్లాడుతూ 'సైబర్ నేరాల్లో కోల్పోయిన సొమ్ముని తిరిగి తీసుకు రావడంలో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు గత ఏడాది 7 కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో ఉండే సొమ్మును దొంగలు దోచుకొనేవారు. కానీ ఇప్పుడు ఏక్కడి నుంచి దోపిడి చేస్తున్నారో తెలుసుకోవడం కష్టంగా మారిపోయిందన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శ్కైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సీఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్–సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు మా ప్రభుత్వం నిపుణులు, ఏఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది. మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా. ఇది 24/7 సైబర్ హెల్ప్‌ల్కైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌ల్కైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సీఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్కైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు. నేరం జరగకుండా నిరోధించేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది. సైబర్ క్కైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు. 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డ్కైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డ్కైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లను సీజ్ చేశామని, అందులో రూ.183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామని పేర్కొన్నారు.

# త్వరలో పుతిన్‌తో ట్రంప్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

అనుకోలేదు. కానీ, తొందర్లోనే జరుగుతుంది' అని విలేకర్లతో పేర్కొన్నారు. మరోవైపు అమెరికా–రష్యా చర్చలకు దూరంగా ఉన్న బ్రిటన్ భిన్నమైన ప్రకటన చేసింది. ఆ దేశ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ అవసరమైతే ఉక్రెయిన్‌లో తమ సేనలు బరిలోకి దిగుతాయని అన్నారు. ఐరోపా దేశాల అత్యవసర సమావేశానికి ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇది ఉక్రెయిన్ భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న మాత్రమే కాదు. ఐరోపా ఉనికికి కీలకమైంది. సుదీర్ఘకాలం కాలం పాటు ఉక్రెయిన్‌లో శాంతి, సురక్షితను కాపాడటం చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే శాంతిచర్చల దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగంలోకి దిగడం ఆసక్తి రేపుతోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇప్పటికే ఆయన ఫోన్లో మాట్లాడారు. ఉక్రెయిన్‌కు అమెరికా సాయం నిలిచిపోవడం వల్ల తలెత్తే పరిణామాలపై ఇప్పుడు ఈయూ దేశాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. యుద్ధ విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత తమ భద్రతకు ముప్పు తలెత్తవచ్చన్న ఆందోళన ఐరోపా దేశాల్లో ఉంది. రష్యా కన్ను తమపై పడే అవకాశం ఉందని అవి భావిస్తున్నాయి. చర్చలపై ట్రంప్ దృష్టిసారించగా ఇయు దేశాలు సోమవారం పారిస్‌లో అత్యవసరంగా సమావేశం కాబోతున్నాయి. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా సోమవారం యుఎఇకి చేరుకొన్నారు. భారీ మానవీయ సహాయ కార్యక్రమం నిమిత్తం తాను ఇక్కడికి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. రష్యాతో చర్చల కోసం సౌదీ అరేబియాకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్‌కోఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్‌వాల్ట్జ్ కూడా రియాద్‌కు ప్రయాణమయ్యారు. ఈసందర్భంగా రియాద్‌లోని కొందరు అధికారులు మాట్లాడుతూ ఈ చర్చలకు వేదిక కావడంతోపాటు, మధ్యవర్తిత్వంలోను తమ దేశం కీలకపాత్ర పోషించనుందన్నారు.

# పకడ్బందీగా భూ భారతి: పొంగులేటి

హైదరాబాద్ ఫిబ్రవరి18(నిఘా న్యూస్): పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలుకు భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ఎంసీహెచ్ఆర్డీలో రెవెన్యూశాఖ అధికారులతో సమీక్ష జరిపిన పొంగులేటి, గత సర్కార్ హయాంలోని రెవెన్యూ చట్టంలో అన్నీ లోపాలు,లొసుగులే ఉన్నాయన్నారు. చట్టం తీసుకొచ్చి మూడేళ్కైనా విధివిధానాలు రూపొందించ లేదన్నారు. మేధావులు,నిపుణులతో చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిని తీసుకొచ్చిందని చెప్పారు పొంగులేటి. భూ భారతి చట్టం తరతరాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్నారు. వీల్కైనంత త్వరగా విధివిధానాల రూపొందించి.. భూ భారతి రెవెన్యూ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం పెను మార్పులు తీసుకొస్తుందన్నారు. 2024 డిసెంబర్ 20 తెలంగాణ భూ భారతి 2024 బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. జనవరి 9న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.

# రాజకీయ ప్రయోజనాల కోసమే కేటీఆర్ దీక్షలు

మొదటి పేజీ తరువాయి...

రైతు దీక్షపై కౌంటర్ ఎటాక్ చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతు దీక్షలు చేస్తున్నారని ఆరోపించారు. కరెంట్ కట్ అయినా, ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన రైతులే రోడ్డెక్కుతారు. సమగ్ర కుటుంబ సర్వే ఆఫిషియల్ రికార్డు లేదు. బీసీ కులగణన సర్వే సర్కైనదని తెలిపారు. నాయకుడికి కులం, మతంతో సంబంధం ఉండదు.. ప్రజలతో మమేకమైన వాడే నాయకుడు అవుతాడని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మరోవైపు బీజేపీ బీసీ కులగణకు వ్యతిరేకమని అందరికి తెలిసిందే. వ్యవస్థలపై గౌరవం తగ్గుతున్న మాట వాస్తవమే. రాజకీయం, ప్రభుత్వ సంస్థలు ఇతర వ్యవస్థలపై సైతం నమ్మకం తగ్గుతుందని ఆయన ఆరోపించారు. కాగా.. ఉచితాలపై ఒక కఠినమైన చట్టం రావాల్సిందేనని అన్నారు. కేసీఆర్ త్యాగాలు చేసింది నిజమే. తెలంగాణ ఉద్యమం నడిపించింది వాస్తవమే. కానీ 4 కోట్ల ప్రజలు హీరో అంటే, మరి ఎన్నికల్లో 4 కోట్ల ప్రజలు ఓట్లు వేయలేదు కదా అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నువ్వు నేను కోరుకుంటే ఎన్నికలు రావు.. ప్రభుత్వం పడిపోతుంది అంటే అది అధికారం కోల్పోయిన బాధలో మాట్లాడుతున్నారని ప్రజలు అనుకుంటారు. ఈ ప్రభుత్వ పాలన పర్వాలేదని గుత్తా తెలిపారు. జమిలి ఎన్నికలపై గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందిస్తూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు కలిసి వస్తే పార్టీలపై, ప్రభుత్వంపై, అభ్యర్థులపై భారం తగ్గుతుందని అన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీకి ఎన్నిక జరుగుతుందని చెప్పారు. ఉన్న ఓటర్లే తక్కువ ఎన్నికల కోడ్, ప్రభుత్వ పరిపాలనపై ప్రభావం చూపిస్తోందని తెలిపారు. కోడ్ ప్రభావం చూపకుండా చర్యలు తీసుకోవాలని ఈసీకి లేఖ రాశానని చెప్పారు.

# ఏపీలో వీసీల నియామకం

మొదటి పేజీ తరువాయి...

ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కె ప్రసాద్‌ను నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం వరంగల్ నిట్‌లో సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. యోగి వేమన యూనివర్సిటీకి వీసీగా ప్రొఫెసర్‌గా పి.ప్రకాశ్‌బాబును నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బయో టెక్నాలజీ సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వీరంతా మూడేళ్ల పాటు ఆయా వర్సిటీలకు వీసీలుగా పనిచేయనున్నారు.

తిరుమల పద్మావతి మహిళా యూనివర్సిటీ – ఉమ
ఆదికవి నన్నయ యూనివర్సిటీ–ప్రసన్న శ్రీ
రాయలసీమ యూనివర్సిటీ –వెంకట బసవరావు
అనంతపురం జేఎన్టీయూ వర్సిటీ– హెచ్.సుదర్శనరావు
విక్రమ సింహపురి వర్సిటీ– అల్లం శ్రీనివాసరావు
మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీ – కె.రాంజీ

# ఎన్నికల ప్రధానాధికారిగా జ్ఞానేష్ కుమార్

మొదటి పేజీ తరువాయి...

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖల కార్యదర్శిగా పని చేసి, పదవీ విరమణ పొందారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌తో సహా అయోధ్య కేసుపై సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించిన విషయాలను చూసేందుకు హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి ఆయన నేతృత్వం వహించారు.

# హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం

## సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని ఆదేశం



హైదరాబాద్ ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్): ఎన్ని సార్లు చెప్పినా నిబంధనలు ఎందుకు పాటించరు చట్టివిరుద్ధంగా కూల్చివేతలు చేస్తారా, సెలవు రోజు కూల్చివేతలు చేయడం అలవాటుగా మారిందని మండిపడ్డ హైకోర్టు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ముత్తంగిలో సెలవు రోజు ఆదివారం, ప్రవీణ్ అనే వ్యక్తికి సంబంధించిన షెడ్ ను అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నా కూడా అతనికి సమాచారం ఇవ్వకుండా కూల్చి వేయడంతో అతను హైకోర్టును ఆశ్రయించాడు. విచారణ చేపట్టి అక్కడి హైడ్రా ఇన్స్పెక్టర్ రాజశేఖర్ పై మండిపడ్డ జస్టిస్ కె.లక్ష్మణ్ దీంతో సెలవు రోజు కూల్చివేతలు చేయొద్దని గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఎందుకు అమలు చేయడం లేదని హైడ్రాకు మొట్టికాయలు వేసిన జస్టిస్ కె.లక్ష్మణ్.

# ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ ఎంపీ రావుల



**సైనిక్ పురి. ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల కాలం చేయడంతో మంగళవారం సైనిక్ పురిలోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సోదరుడు వెంకట్ రెడ్డి, నీలం రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ భవన్ ఇంఛార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు.

# చింతూరులో అక్రమ మద్యం స్వాధీనం




**చింతూరు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** వై.రామవరం మండలం చౌటుదిబ్బలుకు వెళ్లాల్సిన 13 బీరు కేసులు, 11 కేసుల లిక్కర్ ను ఏ పి 39.యు 9154 అనే ఆటోలో మంగళవారం చింతూరు మండల కేంద్రంలో వున్న వైన్ షాప్ యాజమాని అక్రమంగా తరలిస్తుండగా చింతూరు ఎక్సైజ్ ఎస్సై వై. వీర వెంకట సత్య లక్షణ స్వామి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ లక్ష 12 వేలు ఉంటుందని తెలిపారు.మద్యంతోపాటు ఆటో డ్రైవర్ను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు.

# కస్తూరిబా పాఠశాల ను సందర్శించిన జిల్లా ఏపిసి



**చింతూరు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతూరు లోని కస్తూరిబా బాలికల పాఠశాలను జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ స్వామి నాయుడు మంగళవారం సందర్శించారు. పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థినులకు భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థినులకు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉదయం అల్పాహారం సమయంలో విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు.అలాగే పెరిగిన పేర్కాష్ట్ ప్రకారం మెనూ పెడుతున్నారా లేదా అంటూ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా పదవ తరగతి, ఇంటర్ విద్యార్థినులకు పరీక్షలపై అవగాహన కల్పించారు.సరైన మెళకువలు తెలిపారు.అలాగే పాల్ ల్యాబ్స్, అదనపు తరగతి గదుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోధన, బోధనేతర సిబ్బందికి తగు సూచనలు చేశారు. కస్తూరిబా పాఠశాలను అన్ని రంగాల్లో ముందుండేలా అందరూ కృషి చేయాలని సూచించారు. సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి రమాదేవి, ఉపాధ్యాయినిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహేశ్వరంలో మొక్కలు నాటిన బీఆర్ఎస్ నేతలు



**మహేశ్వరం, అర్బన్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** తెలంగాణ రథసారథి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మహేశ్వర మండల బీఆర్ఎస్ నాయకులు ఆకాంక్షించారు. కేసీఆర్ జన్మదినం, తెలంగాణ ప్రజలకు పర్వదినం అంటూ తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ అధినేత జన్మదిన వేడుకలను మహేశ్వరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. పలు చోట్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆంగోతు రాజు నాయక్, చంద్రయ్య ముదిరాజ్, హనుమ గండ్ల చంద్రయ్య తదితరులు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. జనహృదయ నేత నిండు నూరేళ్లు జీవించాలని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు.

# టి యు డబ్ల్యూ జే జిల్లా డైరీ ఆవిష్కరణ



**మేడ్చల్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** టీయూడబ్ల్యూజే జిల్లా డైరీని మంగళవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి, రాష్ట్ర దాడుల నిరోధక కమిటీ సభ్యులు హరినాథ్, జిల్లా నాయకులు రాములు, ప్రసాద్, మల్కాజిగిరి ప్రధాన కార్యదర్శి మధుసుదన్‌రెడ్డి,జర్నలిస్టులుశేషారెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు చూపించినా.. కాలువ కబ్జాను నిరోధించలేని అధికారులు

### కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని బిజెపి నేతల డిమాండ్

**బాలాపూర్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదని, సమస్యలను పట్టించుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని లేనియెడల తమ ఆందోళన ఉధృతం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్ రెడ్డి హెచ్చరించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2 వార్డుల బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ లో ఉన్నటువంటి పలు కాలనీ సమస్యలు పరిష్కరించాలంటూ పోరుబాట కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టారు. అందుకు మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొలన్ శంకర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై కాలనీ వాసులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న కానీ పలు కాలనీలో ఈనాటికి డ్రైనేజీ సమస్య, రోడ్డు సమస్య, మంచినీటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తెలంగాణలోని అత్యధిక పన్నులు చెల్లించే కార్పొరేషన్ బడంగ్ పేట్ కార్పొరేషన్ మరి అలాంటి కార్పొరేషన్ ను స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి, ప్రభుత్వ అధికారులు, మాజీ



ప్రజా ప్రతినిధులు అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శివ సాయి నగర్ కాలనీ వాసులు గత రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదని దాని కారణం అక్కడ ఉన్నటువంటి నాలా కబ్జాకి గురి కావడం.ఆ కబ్జాదారులకు సబితా ఇంద్రారెడ్డి అండగా ఉండడం వలన నేటికీ ఆ కాలనీ సమస్యలు పరిష్కారం కావట్లేదని అన్నారు. స్వయంగా ఇరిగేషన్ వారు ఇచ్చిన మ్యాప్ లో కబ్జాదారులు నాలాను ఆక్రమించారని స్పష్టంగా కనిపిస్తున్న ప్రభుత్వ అధికారులు ఏమీ చేయలేక పోతున్నారని అన్నారు. వెంటనే శివ సాయి నగర్ కాలనీ సమస్యను తీర్చాలని అలాగే మిగతా కాలనీలలో ఉన్నటువంటి రోడ్డు సమస్యలను, డ్రైనేజీ సమస్యలను, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కోలన్ శంకర్ రెడ్డి, శ్రీరాములు కాలనీ వాసులతో కలిసి అసిస్టెంట్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. అధికారులు కాలనీల సమస్యలను పట్టించుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని లేనియెడల తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడి నడికుడి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనిత ప్రభాకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన సాకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, గిరి రాజ్, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శివారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, కళ్లెం లక్ష్మారెడ్డి, మర్రి అంజిరెడ్డి, బెల్దే రాజు, రావుల మల్లేష్, రేసు నర్సింహారెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, ఎండి నయీమ్, మంగపతి నాయక్, శీను నాయక్, మోతిలాల్, దేశపాక జగన్, నిమ్మల రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మంత్రి అశోక్, ప్రవీణ్ గౌడ్, బిట్టు, సైదులు, లక్ష్మణ్, తీగల సురేందర్ రెడ్డి, కుంటి భాస్కర్, సాయి సంతోష్ లక్ష్మీనారాయణ, రాంబాబు, మహిళా మోర్చా సభ్యులు నివేదిత, పద్మ, బాలమణి, అర్చన, కావ్య, అనిత, బీజేవైఎం నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, సతీష్ నంద, స్వీకృత్ రెడ్డి, క్యారగారి అరవింద్, పవన్ కుమార్, రాహుల్, భరత్ ముదిరాజ్, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లిం స్మశాన వాటికలో అభివృద్ధి పనులు ప్రారంభం

### మైనారిటీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల

**చిలుకానగర్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని మైనారిటీ కబ్రిస్తాన్ లో పెద్ద బండ రాళ్లు (బోల్డర్స్) తొలగించు పనులను కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత మంగళవారం పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో నీ మైనారిటీ ఖబరస్థాన్ లో కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షులు అబ్బు భాయ్ వారి కమిటీ సభ్యులు అభ్యర్థన మేరకు చనిపోయిన వారికి పూడ్చి పెట్టే స్థలంలో పెద్ద పెద్ద బండరాళ్ల ఉండడం వల్ల ఇబ్బంది కలుగుతుందని బండరాళ్లు తొలగించు పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మైనారిటీ సోదరులకు కబరస్థాన్ లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానన్న హామీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.కాంట్రాక్టర్ మల్లేష్ ని కార్పొరేటర్ గీతా పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నాడని ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పని చేయిస్తున్నాడని అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్



ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, సంతోష్ నాయక్, శ్యామ్, మైనారిటీ కబ్రాస్తాన్ కమిటీ అధ్యక్షులు అబ్బు భాయ్, వారి కమిటీ సభ్యులు ఎండీ.షఫీ, ఎండీ.హనీఫ్, ఎండీ.మహమూద్, ఎండీ.మహమ్మద్, చోటే, బాబా, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకోడూరులో పోలీసుల కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం

### సరైన పత్రాలు లేని వాహనాలు బెల్టు షాపుల్లోని మద్యం స్వాధీనం

**సిద్దిపేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** ప్రజల రక్షణ, ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం సిద్దిపేట ఏసిపి మధు, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రజలను ఉద్దేశించి ఏసీపీ మధు మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీపై అవగాహన కల్పించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎలాంటి పేపర్లు లేని మోటార్ సైకిల్స్ 32, ఆటో ఒకటి, సీజ్ చేయడం జరిగింది. వాటికి సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్లవచ్చని



సూచించారు. రెండు బెల్ట్ షాపులపై రైడ్ చేసి 16 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. వాట్సప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్ సి ఆర్ పి, పోర్టల్ www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, భూంపల్లి ఎస్ఐ హరీష్, మిరుదొడ్డి ఎస్ఐ పరశురామ్ రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించండి

### డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు


**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి విద్యార్థులు శ్రద్ధతో చదివి 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మండలంలో మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.ఐదు వేలు బహుమతి అందచేస్తానని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. వచ్చే నెలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానుండటంతో మంగళవారం ఆయన శ్రీకాళహస్తి మండల పరిధిలోని అక్కుర్తిలో 28మంది, ముచ్చివోలులో 41మంది, వెలంపాడులో 25మంది మొత్తం 94మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ తాను నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ, విద్యార్థులకు తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ప్రతియేటా విద్య, పరీక్ష సామాగ్రి అందచేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించాలనే ఆశయంలో తాను ప్రతి యేటా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు కోటేశ్వరబాబు చెప్పారు. విద్యతో పేదరికం జయించవచ్చన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లలను పాఠశాలకు పంపుతారన్నారు. వారి ఆశలకు అనుగుణంగా



విద్యార్థులు చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాగా చదివే విద్యార్థులకు భవిష్యత్తులో తనవంతు సహకారం అందిస్తానని కోటేశ్వరబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కుర్తి, ముచ్చివోలు, వెలంపాడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, రమేష్ బాబు, రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# పాటిమట్ల పంచాయతీలో ఎస్సీలకు రిజర్వేషన్ వర్తింప చేయాలి

### తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్



**మోత్కూరు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** మోత్కుర్ మండలం పాటిమట్ల గ్రామంలో ఎస్సీ లకు గ్రామ పంచాయతీ ఎన్నికలలో చాలా కాలం నుండి రెండు వార్డు మెంబర్ల రిజర్వేషన్ ఉండేదని,2010 జనాభా పొరపాటున సెన్సెస్ అధికారుల వలన ఎస్సీ జనాభా నమోదు జరుగలేదని, దానితో 2013-2019 లలో రెండు సార్లు జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు మెంబర్లు రిజర్వేషన్ చేయలేదని తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2013లో అప్పటి జిల్లా కలెక్టర్ అనితా రామ చంద్రన్,జిల్లా పంచాయతీ అధికారి,పంచాయతీ కమిషనర్ కు వినతి పత్రాలు ఇచ్చామని,ఎస్సీ లకు రిజర్వేషన్ ఇవ్వాలని స్వయంగా కలిసి కోరడమైనది అన్నారు.ఆ రోజుల్లో అధికారులు జనాభా ప్రాతిపదికతోనే రిజర్వేషన్ లు ఉంటాయని వార్డు మెంబర్స్ రిజర్వేషన్ ఇవ్వలేదని తెలిపారు.పాటిమట్ల గ్రామంలో జనరల్ వార్డు మెంబర్స్ కోటాలో ఇద్దరు ఎస్సీ లను పోటీ చేయించాలని అందరిని ఒప్పించటం జరిగిందని అన్నారు. కురిమేటి గోవర్ధన్ ను ఉప సర్పంచ్ గా నా చొరవతో ఎన్నువడం జరిగిందని, తహసీల్దార్ సర్వే చేయించగా 88 ఎస్సీ కుటుంబాలు ఉన్నట్లు తేలింది. ఈ మధ్య కాలంలో జరిగిన కుటుంబ సర్వే,కుల గణన సర్వే ప్రకారంగా వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ లకు రిజర్వేషన్ వర్తింప చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి ని,ఓ.ఎస్.డి అయినా విద్యా సాగర్ ను,మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తో కలిసి వినతి పత్రం అందజేశమన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గంగుల రఘుబాబు తనయుడి వివాహ రిసెప్షన్ కు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరయ్యారు. ఐతా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్లో వరుడు నవతేజ వధువు ప్రగతి ను ఎమ్మెల్యే ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు మడత వెంకట్ గౌడ్,దమ్మలపాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, బోళ్ల సూర్యం, చిల్ల శ్రీనివాస్,పూణెం సురేందర్, ఉల్లి%శీ%గ సతీష్, కాకాటి భార్గవ్, పెద్దినేని హరినాథ్ బాబు, శంకర్, పాయం కృష్ణ ప్రసాద్, పులిగండ్ల మాధవరావు, పింగిలి నరేష్, స్వర్ణపాక సత్యనారాయణ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో పట్టుబడిన విదేశీ కరెన్సీ



**శంషాబాద్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి వెళ్తున్న ఓ ప్రయాణికుండి కదలికలపై సీఐఎస్ఎఫ్ అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో అతడిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా 22 లక్షల విలువైన విదేశీ కరెన్సీ లభించింది కరెన్సీని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ప్రయాణికుడిని అమీర్ అహ్మద్ గా గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

# తంగళ్ళపల్లి బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




**సిద్దిపేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమ అగర్వాల్ కోహెడ మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో కస్తూర్బా బాలికల వసతి గృహమును సందర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం భోజనం పెడుతున్నారో లేదో స్వయంగా భోజనం చేసి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మెను ప్రకారంగా నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తంగళ్ళపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించినారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ హరీష్ కుమార్, తహసిల్దార్ సురేఖ, మండల వైద్యాధికారిణి డాక్టర్ నిమ్రా, మండల విద్యాధికారి పద్మ అయ్య, ఇన్చార్జి ఎంపిఓ శోభా, సిడిపిఓ జయమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మన్నాన్ పల్లిలో యువ క్రాంతి శిక్షణా శిబిరం

### హాజరైన చల్లా వంశీ చంద్ రెడ్డి చిగురింత పారిజాత తదితరులు



**మహేశ్వరం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** మహేశ్వరం మండల కేంద్రంలోని మన్నాన్ పల్లి ఫాంహౌస్ లో జరిగిన యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన యువ క్రాంతి శిక్షణ శిబిరంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, సిడబ్ల్యూసి మెంబర్ చల్లా వంశీ చంద్ రెడ్డి కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులకు, సభ్యులకు కాంగ్రెస్ విధి విధానాలను, సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జీ సురభి ద్వివేది, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో సంగ్రామ్



**నిజాంపేట్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఎంపీడీవో సంగ్రామ్ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థులు 40 మంది విద్యార్థులు ఉన్నారు. ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం విద్యార్థులు కష్టపడి ప్రతి ఒక్కరు10/ 10 సాధించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక క్లాసులు నిర్వహించి 100శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే 45 రోజుల గడువు ఉంది కాబట్టి విద్యార్థులకు వెనుకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల పరీక్ష సమయంలో విద్యార్థులు భయాందోళన గురి కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## సిద్దిపేటలో మందు బాబులకు జైలు శిక్ష

**సిద్దిపేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 9, మందికి 14,500 సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, రాజీవ్ రహదారి పై వాహనాలు తనిఖీ చేయగా 9 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరు పరచగా విచారణ చేసి 9 మందికి 14,500 జరిమాన విధించారు. ఒక్కరికి 5 రోజుల జైలు శిక్ష, ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష పడిన వారిలో బారోజు రాజు చారికి ఐదు రోజులు, దూబ శ్రీనివాస్ కు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడప వద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కె.ప్రవీణ్ కుమార్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అన్నారు.

## కరాటే పోటీల్లో సాయి చైతన్య విద్యార్థుల ప్రతిభ



**మోత్కూర్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** ఈ నెల 16న భువనగిరిలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మోత్కూర్ సాయి చైతన్య స్కూల్ విద్యార్థులు బంగారు,వెండి,కాంస్య పతకాలు సాధించారు. సాయి చైతన్య విద్యార్థులు 15 మంది పాల్గొనగా 7 బంగారు, 4 వెండి, 6 కాంస్య పతకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ బి.రవీందర్ రెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు.కటా విభాగంలో జె.శివ కుమార్,ఈ.అఖిల్ తేజ్, జి.ఉపేందర్, ఎం.హర్షవర్ధన్, ఎన్.సాక్షి లు.గోల్డ్ మెడల్స్,బి. అభినాష్,డి.కృష్ణ సాయి, ఆర్.యశశ్రీ.సిల్వర్ మెడల్స్ జె.వెంకటేష్, బి.శాంతి ,పి.ప్రదీప్, ఎం.మనుతేజ్,ఎస్.ధనుష్,ఏ.రాకేష్,డి.కృష్ణ,సాయి లు బ్రాన్జ్ మెడల్స్ సాధించారని.స్పారింగ్ విభాగంలో ఎం.మనుతేజ్ గోల్డ్ మెడల్,డి.కృష్ణ సాయి, ఎం.హర్షవర్ధన్ లు సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థుల ను పాఠశాల డైరెక్టర్ బి.రవీందర్ రెడ్డి,కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ లు అభినందించారు.

## మేడ్చల్ మెడిసిటీ ఆసుపత్రిలో ఉచిత చికిత్సలు




**మేడ్చల్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సీఈవో మాట్లాడుతూ మేడ్చల్ మండలంలోని వివిధ గ్రామాలలో మెడిసిటీ క్లినిక్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ఆసుపత్రిలో ఉచితంగా సాధారణ శస్త్ర చికిత్స, ఎముకలు, కీళ్ళ శస్త్ర చికిత్స, కంటి శస్త్ర చికిత్స, చెవి, ముక్కు, గొంతు వంటి వాటికి ఉచితంగా వైద్యం అందించి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ లిలిష్ మార్చంట్, ఏజీఎం పూర్ణ, అధ్యక్షులు శివరామకృష్ణ, ట్రస్ట్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రవి, వెంకటేష్ గౌడ్, క్లినిక్ ఇంచార్జ్ వెంకట్రావు, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు రైతు ధర్నాకు తరలిన బిఆర్ఎస్ నేతలు



**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన రైతు ధర్నా కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆదేశాల మేరకు జల్పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమెద్, మాజీ కో ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు షేక్ అఫ్జల్, యంజాల జనార్ధన్, పల్లపు శంకర్, యంజాల అర్జున్, బర్కత్ అలీ, ఆరిఫ్ అలీ, కరీం, అజీమ్, ఫైసల్, సలీం, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాకను మొదటి ఓటుతో గెలిపించండి

### ఆర్ ఆర్ పి ఎస్ అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమిళ్ల శంకర్ అధ్యక్షతన సమావేశం జరిగినది.ముఖ్య అతిథులుగా రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీగా బరిలో వున్నా (టి ఎస్ సి పి ఎం యు) అభ్యర్థి డా.కొలిపాక వెంకటస్వామికి జరుగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ దేశానికి స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో వెనుకబడి వున్నారని అనేక సంవత్సరాలనుండి ఈ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయలేక పోయారని ప్రస్తుతం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల హక్కులు సాదించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియా శీలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులుగా రావాల్సిన అవసరం ఉందని భావిస్తూ అందులో భాగంగానే డా.కొలిపాక వెంకటస్వామి ప్రభుత్వ డాక్టర్ అయివుండి తాను ఉద్యోగరీత్యా ఎంబిబిఎస్ విద్యార్థులకు విద్య ను బోదిస్తూ, అలాగే అనేక సామజిక సేవా కార్యక్రమాలు చేస్తూ డాక్టర్ గా నిరుపేదలకు ఉచిత వైద్యం సహాయం అందిస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా జరిపిన అనేక ఉద్యమాలలో పాల్గొంటు తన బాధ్యతగా కృషి చేయడం జరుగుతుంది. అలాంటి వ్యక్తి అయినటువంటి వీరు తన ప్రభుత్వ ఉద్యోగం కు రాజీనామా చేసి ఈ సమాజానికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో వచ్చారని బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన వారు కాబట్టి వారికి తప్పనిసరిగా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అన్నీ వర్గాల వారిని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్, దూడల బిక్షపతి, భూపతి శ్రీనివాస్ మున్నూరు కాపు,బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్, రజక, రాష్ట్ర నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో 60 సంవత్సరాలుగా దీప్ శిఖ మహిళా క్లబ్

### దీప్ శిఖ మహిళా క్లబ్ అధ్యక్షురాలు రాధిక మలాని



**మేడ్చల్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** దీప్ శిఖ మహిళా క్లబ్ ఎన్జీవో 60 సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తుందని అధ్యక్షురాలు రాధిక మలాని అన్నారు. మంగళవారం మేడ్చల్ మండల పరిధిలోని భద్రుక స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆడిటోరియంలో దీప్ శిఖ మహిళ క్లబ్ ప్రతినిధులు,సభ్యులు సమావేశం నిర్వహించారు. విశేషమైన మహిళలకు ప్రోత్సాహం అందించడంతో పాటు వెనుకబడిన తరగతుల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా దీప్షిఖ మహిళా క్లబ్ అధ్యక్షురాలు రాధిక మలాని మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా దీప్ శిఖ మహిళ క్లబ్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అదే ఎన్జీవో ద్వారా 1400 మందికి ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా హైదరాబాదులోని అమీర్పేటలో కన్యా గురుకుల్ పాఠశాల,దీప్ శిఖ ఒకేషనల్ జూనియర్ కళాశాల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు.దీప్ శిఖ మహిళ క్లబ్ ఎన్జీవో సమాజంలో వెనుకబడిన తరగతుల వారి కోసం పనిచేస్తుందని అన్నారు.ఈ సమావేశానికి భద్రుక స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ వేదికను అందించినందుకు ఆ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రాధిక మలాని, ఐపిపి సునీత గజ్జర్, ఉపాధ్యక్షురాలు ప్రియాంక బహెతి, కార్యదర్శి సంగీత జైన్, కోశాధికారి భావన సాంగి, జాయింట్ సెక్రెటరీ మీనాక్షి బురారియా, జాయింట్ ట్రెజరర్ శివాని తిత్రేవాలా, సభ్యురాలు ఇంద్ర ధోచనియ, సలహాదారు ఉషా సాంగ్ తో పాటు పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలి





- నాఫెడ్ ద్వారా క్వింటాలు రూ.25 వేలు చొప్పున మిర్చి కొనుగోలుచేయాలి
- రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో మిర్చి మార్కెట్లో ఆందోళన

**ఖమ్మం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** పడిపోతున్న మిర్చిధరలను దృష్టిలో ఉంచుకొని తక్షణం మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారుర. గత ఏడాదితో పోల్చినప్పుడు ఈ ఏడాది సగానికి పడిపోయాని, పెట్టుబడులు గత ఏడాదికంటే రెంటింపయ్యాయని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఆందోళన నిర్వహించారు.మిర్చి కొనుగోళ్లను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.మిర్చి మార్కెట్ను ముట్టడించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు పోలీసులకుమధ్య స్వల్పతోపులాట జరిగింది.పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావడంతో విధిలేక పోలీసులు మార్కెట్లోకి అనుమతించారు. రైతు సంఘం, సి.పి.ఐ నాయకులు రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ యరగర్ల హన్మంతరావు ఆందోళన కారుల దగ్గరకు వచ్చి అధికారులు, వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ధర పెంపుకు సంబంధించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ,మిర్చిబోర్డు ఏర్పాటుతోనే మిర్చి ధరలకు పరిష్కారం లభిస్తుందన్నారు.ప్రతస్తుతం రోజురోజుకు మిర్చిధర పడిపోతుందని నాఫెడ్ను రంగంలోకి దించి మిర్చిని క్వింటా ఒక్కింటికి రూ.25 చొప్పున కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మిర్చి ధర తగ్గింపుకు సంబంధించి పాలకులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళనలు జరుతున్నప్పటికీ పాలకులు స్పందించడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నదని, రైతుల సంక్షేమాన్ని పూర్తిగా మరచిపోయిందని హేమంతరావు ఆరోపించారు.వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్లకు అప్పగించాలని కేంద్రం కుట్ర చేస్తుందన్నారు.నూటికి 60శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరకపోతుంటే పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు.వ్యవసాయ ఉత్పత్తి ధరలను స్థిరీకరించి సాగుకు గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మిర్చి ధర తగ్గింపు విషయంలో వ్యాపారులు, అధికారులు సిండికేట్గా మారుతున్నారని ఆయన తెలిపారు. మిర్చిధర తగ్గింపు పైచర్యలు తీసుకొని పక్షం మార్కెట్లో వ్యాపార లావాదేవీలను స్తంభింప చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, మిడికంటి చిన్న వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, జాగర్లమూడి రంజిత్, ఏపూరి రవీంద్రబాబు,మందడపు రాణి రైతు సంఘాల నాయకులు పుచ్చకాయల సుధాకర్, బానోత్ రామ్కోటి, నూనెశశిధర్, బాగం ప్రసాద్, కూచిపుడి రవి, తుల్లూరి ప్రసాద్, ఇటికాల రామకృష్ణ, యడ్లపల్లి శంకరయ్య, పొద్దుటూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ 16వ వార్షికోత్సవం





**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** పట్టణంలోని శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో 16వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తి, శ్రద్ధతో వైభవంగా ఆలయ కమిటి సభ్యులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, మహిళలు కళాశాలతో బోనాలు సమర్పించారు. భక్తి ప్రపత్తితో అమ్మవారిని వేడుకున్నారు. ఈ ఉత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ హాజరైయి మాట్లాడాతూ బంగారు మైసమ్మ భక్తుల విశ్వాసానికి ప్రతీక. ఈ ఆలయం కేవలం ఆధ్యాత్మిక కేంద్రమే కాదు, భక్తుల జీవితాల్లో ఆనందం, సౌభాగ్యం ప్రసాదించే పవిత్ర స్థలమని పేర్కొన్నారు. ఇక్కడ జరిగే ఉత్సవాలు సమాజంలో ఐక్యతకు చిహ్నామని తెలిపారు. శ్రీ బంగారు మైసమ్మ భక్తుల కొంగు బంగారమణి పేర్కొన్నారు. అత్యంత విశ్వాసంతో, బంగారు మైసమ్మను ఆరాదించిన కోరిన కోర్కెలు తీర్చు శక్తి అమ్మవారికి ఉందని అన్నారు. బంగారు మైసమ్మ వీక్షించగానే ఓ ప్రత్యేక ఆకర్షణ కలుగుతుందని తెలిపారు. శ్రీ బంగారు మైసమ్మ మహిళల భక్తులు పేట పురవీధుల్లో కళాశాల ఊరేగింపు బోనాలు నిర్వహించి మంగళహారతులతో అమ్మవారికి సేవలు సమర్పించారు. భక్తజన సందోహంతో ఆలయ పరిసరం ఉల్లాసంగా మారింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట మున్సిపాల్ మాజీ వైస్ చేర్మన్ చింతా గోపాల్, పేట వ్యవసయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## ఆస్తి పన్ను చెల్లించని హైదరాబాద్ మార్బల్స్ సీజ్



**ఉప్పల్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** ఆస్తిపన్ను చెల్లించలేదని హైదరాబాద్ మార్బుల్స్ షాపును ఉప్పల్ సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, రెవెన్యూ అధికారులు నాగోల్ రోడ్డులో గల హైదరాబాద్ మార్బుల్స్ షాప్ ఇంటి నంబర్ 2-1-1/బి/ ఎన్ ఆర్ ఆస్తిపన్ను చెల్లించకుండా కాలయాపన చేస్తుండడంతో సీజ్ చేశారు. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్ను రూ.38 లక్షలను చెల్లించాలంటూ గతంలో జీహెచ్ఎంసీ సిబ్బంది మూడుసార్లు నోటీసులు జారీచేశారు. హైదరాబాద్ మార్బుల్స్ యజమాని నుండి స్పందన లేదు. గతంలో మూడుసార్లు చెక్కులు ఇచ్చారని అవి బౌన్స్ అయ్యాయని అధికారులు తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించని కారణంగా మంగళవారం హైదరాబాద్ మార్బుల్స్ ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న ఆస్తి పన్నును సకాలంలో చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## మావోయిస్టులకు సహకరిస్తే నేరస్తులు అవుతారు

### మహిళలు అక్షరాస్యత కలిగి ఉండాలి: ఎస్సై రమేష్.



**చింతూరు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** చదువుకున్న మహిళలు ఏ ఇంట్లో ఉంటే ఆ ఇంటితో పాటు గ్రామం, బాగుపడుతుందని చింతూరు యస్ ఐ రమేష్ పేర్కొన్నారు. చింతూరులోని శాపిడ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన అన్ని రంగాల్లో మహిళలు లీడర్ షిప్ సాధించడం అనే అంశం పై యస్ ఐ మాట్లాడారు. చదువుతో అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు గురించి, బాల్య వివాహాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సోదాహరణంగా వివరించారు. అలాగే మహిళలు మావోయిస్ట్ భావజాలంపై మొగ్గు చూపగూడదని, వారికి సహకరించ కూడదని, వారికి సహకరిస్తే నేరస్తులు అవుతారని అన్నారు. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. స్త్రీల వ్యాధులు వాటి నివారణ గూర్చి ప్రభుత్వ వైద్యశాల గైనకాలజిస్ట్ వెంకట రమణ మాట్లాడారు. పొదుపు పథకాలు, డిపాజిట్లు గూర్చి ఎస్బిఐ ఎర్రంపేట మేనేజర్ ప్రసన్న కుమార్ మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాపిడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ అహ్మద్ అలీ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## మహేశ్వరంలో కేటీఆర్ కు అడుగడుగునా నీరాజనాలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలలోని అమనగల్ పట్టణంలో రైతు మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న మాజీ మంత్రులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డికి తుక్కుగూడలో బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఘన స్వాగతం పలికారు. క్రేన్ సాయంతో వారికి గజమాల వేసి స్వాగతం పలికారు. విచ్చేసిన అశేష జనానికి వారు అభివాదం చేశారు. తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రం, కందుకూర్ మండల కేంద్రాలలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.,మహేశ్వరం గేటు వద్ద తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జై తెలంగాణ, జై జై తెలంగాణ, జై కేసీఆర్, జై కేటీఆర్, జై సబితమ్మ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జిల్లెల లక్ష్మయ్య, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, వెంకట్ రాజు రెడ్డి, బంటు రమేష్, రవి నాయక్, సామ్యూల్ రాజ్, శ్రీలత, శ్రీధర్ గౌడ్, జ్ఞానమోని శివశంకర్, మహేశ్వరం మండల నాయకులు రాజు నాయక్, చంద్రయ్య ముదిరాజ్, హనుమగండ్ల చంద్రయ్య రైతులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థ నాయకులు పాల్గొన్నారు.

## అవయవ దానంపై అవగాహన సదస్సు




**చోడవరం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అవయవ దానంపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.కిరణ్ కుమార్ కార్యక్రమం లో మాట్లాడుతూ ప్రపంచంలోనే కాకుండా దేశంలో ఎంతోమంది అవయవ దాన లోటుతో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



మన్సురాబాద్ లో జరిగిన 52వ సీనియర్ అంతర్ జిల్లా క్యారం పోటీలు పురుషుల సింగిల్స్ లో కే.శ్రీనివాస్,ఎస్. ఆదిత్య పై 25-12,25-12 స్కోర్ తో విజయం సాధించారు. రంగారెడ్డి క్యారం అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలోవెటరన్ సింగిల్స్ మోహన మురళి, నారాయణం పై 25-14,22-15 స్కోర్ తో, మహిళల సింగిల్స్ లో ఎస్.అపూర్వ, వి.నాగజ్యోతి పై 0-25,25-0,25-0 స్కోర్ తో విజయం సాధించారు. పురుషుల డబుల్స్ లో ఎస్.ఆదిత్య, ఎల్.సూర్యప్రకాష్, ఎంఏ హకీమ్, సయ్యద్ మహమ్మద్ పై 25-11,16-19, 25-4:స్కోర్ తో విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జానపద గాయకుడు గోరేటి వెంకన్న, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనివిజేతలకు మూమెంటోలు అందజేశారు.

*-హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):*






జాతీయస్థాయిలో జంప్ రోప్ పోటీలలో మెడల్స్ సాదించిన తెలంగాణా జంప్ రోప్ క్రీడాకారులు. ఈ నెల 13 నుండి 15 వరకు మహారాష్ట్రలోని నాసిక్ నగరంలో జరిగినా 21వ సీనియర్ అండ్ జూనియర్ జాతీయస్థాయి జంప్ రోప్ చాంపియన్షిప్ పోటీలలో తెలంగాణా జంప్ రోప్ క్రీడాకారులు అండర్-14 విభాగంలో షాబాజ్ కాన్ సిల్వర్ మెడల్స్ ఆండ్ షేక్ హాజీ బ్రోన్జ్ మెడల్స్ సాదించారని తెలంగాణా జంప్ రోప్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

*-కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):*

## నేడు కొలిమిగుండ్లలో మంత్రి జనార్ధన్ రెడ్డి పర్యటన



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 18 (నిఘాన్యూస్):** నేడు కొలిమిగుండ్ల మండలంలో రోడ్ల భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి మంగళవారం నాడు తెలిపారు. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఎన్టీఆర్ సుజలా స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ ను రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రామేశ్వర్ రెడ్డి అన్నారు. కావున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో టిడిపి కార్యకర్త మృతి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** కోయిలకుంట్ల పట్టణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సంజామల మండలం నట్ల కొత్తూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఉప్పులూరు వెంకటసుబ్బారెడ్డి మంగళవారం మృతి చెందాడు. రాళ్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ క్రిందపడి ప్రమాదంలో ఉప్పులూరు వెంకటసుబ్బారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఉప్పులూరు వెంకట సుబ్బారెడ్డి ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటం మృతుని కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


## బిజెపి ఎమ్మెల్సీఅభ్యర్థిని గెలిపించండి



**మోత్కూరు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** నల్లగొండ,వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని మంగళవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మోత్కూర్ పట్టణంలో టీచర్ ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి బలపరిచిన పులి సర్వోత్తమ్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో అపార అనుభవం కలిగిన వ్యక్తి అని ఉపాధ్యాయుల హక్కుల, సమస్యల పరిష్కారం కోసం పోరాడే క్రమంలో ముందు వరుసలో ఉండే వ్యక్తి అని, ఫిబ్రవరి 27 తారీకు న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల కోఆర్డినేటర్ గౌరు శ్రీనివాస్, జిల్లా నాయకులు కోణతం నాగార్జున రెడ్డి,పోచం సోమయ్య, మోత్కూర్ పట్టణ మండల శాఖ అధ్యక్షులు చాడ మంజుల, గుడే మధుసూదన్, కందుకూరి ప్రకాష్, జినుకల దశరథ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వారంలోగా ఫ్లైఓవర్ ను ప్రారంభించండి

- లేనిపక్షంలో తామే కొబ్బరికాయ కొట్టి రాక పోకలను ప్రారంభిస్తాము
- అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**అంబర్ పేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులను అధికారులు వారం రోజుల్లో పూర్తిచేసి ప్రారంభించాలని, లేనిపక్షంలో తామే కొబ్బరికాయ కొట్టి ఫ్లైఓవర్ ను ప్రారంభించుకుంటామని శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్ అన్నారు. గత ఆరేండ్లుగా నత్త నడక గా సాగుతున్న ఈ ఫ్లైఓవర్ పనులతో అంబర్ పేట ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని, ట్రాఫిక్ సమస్య తీరకపోగా ఇంకా ఎక్కువైందని తెలిపారు. మంగళవారం అంబర్ పేట లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఫ్లైఓవర్ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని తెలిపారు. సర్వీసు రోడ్ల సంగతినే అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని చెబుతూ నెలల తరబడి సాగదీస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఫ్లై ఓవర్ కింద రోడ్డు అధ్వాన్నంగా మారిందని, ఫ్లైఓవర్ కట్టి కూడా లాభం లేకుండా పోయిందని చెప్పారు. సర్వీసురోడ్లను ఇంకా అభివృద్ధి చేయలేదని, ప్రజలు ఎలా వెళ్తారో కూడా తెలియని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రజల అవసరాల కోసం వెంటనే ఫ్లైఓవర్ పై నుంచి వాహనాల రాకపోకలకు అనుమతించాలని ఆయన కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి,మాజీ ఎంపీ వి.హనుమంతరావులు కలిసి రావాలని కోరారు.అధికారికంగా ప్రారంభం ఎప్పుడైనా చేయాలని, ఇప్పుడు ప్రజల కష్టాలు తీరాలంటే ఫ్లైఓవర్ పై నుంచి వాహనాలను అనుమతించాలని కోరారు. అంబర్ పేట ప్రజల కష్టాలు తీరాలంటే అందరం ముందుకు వచ్చి అధికారులపై వత్తిడి తేవాలని, లేదంటే వారం రోజులు చూసి తామే వాహనాలు వెళ్లేలా కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.


# కీసరగుట్ట జాతర.. నిధుల ఉసెత్తని జిల్లా అడిషనల్ కలెక్టర్

- జాతరకు సంబంధించిన అధికారులకు దిశా నిర్దేశాలు
- కీసరగుట్ట జాతరకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు
- కీసరగుట్ట జాతర సమన్వయ సమావేశం




**కీసర, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** కీసర గుట్టలో భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ తో అధికారుల సామానవ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, ఫిబ్రవరి 26 నుండి మార్చి నెల 1వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అందరూ అధికారులు సమన్వయంతో పనిచేస్తారని అని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు, అనుక్షణం పోలీసుల పర్యవేక్షణలో జాతర సజావుగా సాగేలా చూస్తామని, వేసవి సందర్భంగా త్రాగునీరు చల్వదనం చేసే షెడ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ శాఖ అధికారులు శానిటేషన్ విభాగం నిత్యం పర్యవేక్షిస్తారని, పోలీస్ శాఖ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూస్తారని, ట్రాఫిక్ సంబంధిత అధికారులు పార్కింగ్ వాహనాలు రాకపోకలు పర్యవేక్షిస్తారని ఆయన అన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేస్తామని తెలియజేశారు. ఆలయ చైర్మన్ జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని, జాతర అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆయన తెలిపారు. దమ్మాయిగూడ కమీషనర్ నాగమణి మాట్లాడుతూ శానిటేషన్ సంబంధించిన పూర్తి బాధ్యత మున్సిపాలిటీలపైనే ఉందని దానికి సంబంధించిన పర్యవేక్షణ నిత్యం కొనసాగుతుందని, పరిసరాల పరిశుభ్రత మా బాధ్యత అని ఆమె తెలిపారు. జాతరకు సంబంధించిన నిధుల విషయం ఈవో సుధాకర్ రెడ్డి వివరణ కోరగా నిధులకు సంబంధించిన ఎలాంటి సమాచారం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, ట్రాఫిక్ సంబంధించిన అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు, ఆలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులు ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నేతలు



**సింగరేణి, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** సింగరేణి మండలం మైనారిటీ సెల్ అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ తాజుద్దీన్ కుమారుడు షేక్ తౌహీద్ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ కార్యక్రమంలో వారితో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుమారుడు మాలోత్ విఘ్నేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మద్దినేని రమేష్, పగడాల మంజుల, రాంమూర్తి నాయక్, దుగ్గినేని శ్రీనివాసరావు, గోపాల్ నాయక్, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, కారేపల్లి సింగరేణి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మెదరీ వీరప్రతప్(టోనీ), కారేపల్లి సింగరేణి మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కడియాల సుధాకర్, ఉమాశంకర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దరావత్ శంకర్ నాయక్, షేక్ అనీఫ్, షేక్ మజీద్ పాషా, అదెర్ల రాములు, మెదరీ రాజా, గుగులోత్ హర్ష నాయక్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, తేజవత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మీదే భవన నిర్మాణ వ్యర్థాలు

**దిక్కున చోట చెప్పుకోండని చెబుతున్న ఐడియా కన్స్ట్రక్షన్ నిర్వాహకులు**




**ఘట్ కేసర్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** రోడ్డుపై సిమెంట్ ముద్దలు, వాహనదారులకు దినదిన గండంగా మారుతున్న ఐడియా కన్స్ట్రక్షన్, రోజుకు ఒక్కరైనా కింద పడకప్పట్లేదు. తీవ్ర గాయాలకు గురవుతున్న వాహనదారులు. ఇంత తెలిసి చోద్యం చూస్తున్న కన్స్ట్రక్షన్ యాజమాన్యం, ఇట్టి విషయమై స్థానికులు ప్రశ్నిస్తే నీకు దిక్కున చోట చెప్పుకో నాకేం భయం లేదు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ, ఎల్ఐజి కాలనీ కి వెళ్లే రహదారిలో పక్కనే కన్స్ట్రక్షన్ అవుతున్నా ఐడియా కన్స్ట్రక్షన్ వారు రోజుకి రెడ్మిక్స్ లారీలు 20 నుండి 30 వరకు వచ్చి అన్లోడ్ చేసి వెళ్తుంటాయి. ఈ క్రమంలో ఆ రోడ్డు మార్గాన సిమెంట్ ముద్దలు ముద్దలుగా దారి పొడుగుతున్న కింద పడి గడ్డలు కట్టి రోడ్డంతా అయోమయంగా తయారవుతుంది. దీంతో లక్ష్మి నరసింహ కాలనీకి ఎల్ఐజీ కాలనీకి వెళ్లే ప్రజలు, వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ రోడ్డు మార్గాన రాత్రిళ్ళు పగలు తేడా లేకుండా రోజుకు వేలాది వాహనాలు మోటార్ సైకిల్ వెళ్తూ దుమ్ము లేస్తుంది. దీంతో మోటార్ సైకిల్ పై వెళ్లేవారు ఆ ముద్దలా తాకిడికి టైర్లు జారి కింద పడడం జరుగుతుంది. ఇలా రోజుకు ఒకరో ఇద్దరో కింద పడుతూనే ఉన్నారు. ఇట్టి విషయాన్ని స్థానికులు కొందరు ఐడియా కన్స్ట్రక్షన్ యాజమాన్ ని ప్రశ్నించగా అందులో పని చేస్తున్న సూపర్వైజర్లు అడిగిన వారిపై దాడికి దిగుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది సైతం ఇట్టి సమస్యపై వారికి తెలిపిన నాకేంటి అన్న ధోరణిలో ఆ యజమానియం వివరించడం సూచనయం మరి వారికి ఎవరి అండదండలు ఉన్నాయి అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. రోడ్డుపై ఇంకా జరుగుతున్న నోరు తెరపని మున్సిపల్ అధికారులు. మంగళవారం లక్ష్మీ నరసింహ కాలనీలో నివాసం ఉంటున్న డాక్టర్ లింగమూర్తి స్కూటీ పైన క్లినిక్ కూ వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించుకోవడంలో పక్కకు మళ్ళించగా నేరుగా సిమెంటు ముద్ద పై టైర్ ఎక్కి కింద పడడం జరిగింది. దీంతో ఈ కన్స్ట్రక్షన్ వల్ల ఇలాంటి ప్రమాదం జరుగుతుందని గమనించిన డాక్టర్ లింగమూర్తి ఆ కన్స్ట్రక్షన్ లో పనిచేస్తున్న వారిని పిలిచి రోడ్డుపై ఇంత సిమెంటు ముద్దలు పడుతుంటే క్లీన్ చేయకుండా వదిలేస్తారా ఈ రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు కిందపడి గాయాలకు గురైతుంటే మీరు చూస్తూ ఊరుకుంటారా అని ప్రశ్నించడంతో సూపర్వైజర్ రమేష్ అనే వ్యక్తి అతని పైకి వస్తూ నీ దిక్కున చోటు చెప్పుకో పో మాకేం అవసరం లేదు అని రష్ గా మాట్లాడడం అతని దూషించడం వంటి కార్యక్రమాలకు ఐడియా కాన్సెక్షన్ లో పని చేసే సిబ్బంది వ్యవహారశైలి ఈ విధంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయాన్ని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని డాక్టర్ లింగమూర్తి అనడంతో కమిషనర్ ఎవరు, ఆయనకు మేము భయపడాలా, ఆయన తౌని మాకు ఏం పని, అనే విధంగా మాట్లాడినట్టు లింగమూర్తి తెలిపారు. అక్కడి నుండి నేరుగా మున్సిపల్ ఆఫీస్ కి వెళ్తే మున్సిపల్ ఆఫీస్ లో కూడా అతనికి సరియైన సమాధానం దొరకక పోవడంతో సీఎండిఎ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. కనీసం కమిషన్ కూడా కలిసే వీలు లేకుండా మున్సిపాలిటీ తయారైందని వారు విమర్శించారు. ప్రజల సమస్యలపై స్పందించని అధికారులు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. అధికారులు కన్స్ట్రక్షన్ యాజమాన్లు కుమ్మక్కై స్థానిక ప్రజానీకాన్ని తీరా ఇబ్బందులకు గురి చేస్తున్నారా అనే స్థానికులు వాప్పుతున్నారు. ఏది ఏమైనా కన్స్ట్రక్షన్ యాజమాన్యానికి తగిన పనిష్మెంట్ ఇవ్వాల్సిందేనని స్థానికులు కోరుతున్నారు. ఇటి విషయమై ఎక్కడికన్నా వెళ్తామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ను కలవాలన్న కలిసే పరిస్థితి తమకు లేదని ఆ అదృష్టం ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూస్తున్నామని కొందరు ఎద్దేవా చేస్తున్నారు. ఇలాంటి కమిషనర్ ఉన్న లేకున్నా ఒకటేనని కొందరు హాగ్రామ్ వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై త్వరలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. బోర్డు మార్గాన ఉన్న కరెంటు స్తంభాలను సైతం ఈ లారీలు కూల్చివేసిన సంబంధిత అధికారులకు ఎలాంటి పట్టింపులు లేవని వారు ఆరోపిస్తున్నారు. రోడ్డు మార్గాన చెక్కుమని మెరిసే లైట్లు ఒకప్పుడు ఉండేవని ఇప్పుడు ఈ కన్స్ట్రక్షన్ వల్ల ఆ లైట్లు కూడా తీసివేసినట్లు వారు వివరించారు. ఏది ఏమైనా ఐడియా శోభనాథ్ కన్స్ట్రక్షన్ వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.



అంబర్ పేటలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లతో కలిసి 194 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 75 మందికి కళ్యాణ లక్ష్మి, 119 మందికి షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇ.విజయ్ కుమార్ పద్మ,ఎమ్మార్వో బీ.వీర బాయి, అధికారులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):*

## పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి

**విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** రానున్న పదవ తరగతి పరీక్షల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధతపై మంగళవారం మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పరీక్షలు పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపవలసిందిగా కోరాలని అన్నారు. నాలుగు మోడల్ ప్రశ్నపత్రాలను ప్రత్యేకంగా తయారుచేసి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించాలని ఎంఈఓ లకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఎంఈఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిత్యావసరాల పంపిణీ



**రామడుగు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మ్యాక్స్ ఫౌండేషన్ సహకారంతో రామడుగు మండలం వెలిచాల గ్రామ శివారులోని ప్రశాంతి నిలయంలో ఉన్న పిల్లలకు అల్పాహారానికి సంబంధించిన వస్తువులతో పాటు వ్యక్తిగత వినియోగ వస్తువులను మంగళవారం పంపిణీ చేసినట్టు రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు, యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ తెలిపారు. విద్యార్థులకు జుట్టు నూనె, హెయిర్ బ్రష్, వాటర్ బాటిల్, సబ్బులు వంటి నిత్యావసర అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మ్యాక్స్ ఫౌండేషన్ సంస్థ ఫౌండర్ మహేష్ కుమార్ మ్యాక్స్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా పిల్లలకు 11వేల రూపాయల విలువ గల ఆరోగ్యకరమైన అల్పాహారం అందించడం, వారి వ్యక్తిగత పరిశుభ్రతకు అవసరమైన వస్తువులను అందించడం మా లక్ష్యం అని తెలిపారు. యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకు స్థానిక వ్యక్తులు, దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై పిల్లలకు సహాయం చేయడానికి ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల మహేష్, సహాయ కార్యదర్శి గజ్జెల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేట ఫ్లైఓవర్ ను పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్



**అంబర్ పేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి మంగళవారం ఉదయం పరిశీలించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ ధర్మారెడ్డి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ తదితరులతో కలిసి కమిషనర్ గోల్నాక చర్చి నుంచి నడుచుకుంటూ అంబర్ పేట ముక్రం హోటల్ వరకు వెళ్లి నిర్మాణం తీరును పరిశీలించారు. ముక్రం హోటల్ దగ్గర రోడ్డుకు ఆనుకొని మసీదు ఉండడంతో ఆ రోడ్డు ఇరుకుగా మారింది. మసీదు గోడను తొలగింపు విషయమై మసీదు ప్రతినిధులతో చర్చించాలని, గోల్నాక వద్ద చర్చికి ఎదురుగా ఉన్న గ్రేవ్ యార్డ్ విషయమై కూడా చర్చించాలని ఈఈకి కమిషనర్ సూచించారు. ఫ్లైఓవర్ పైకి కమిషనర్ ఎక్కి పనులను పరిశీలించి. పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వీలైనంత తొందరగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ వెంట జీహెచ్ఎంసీ ఈ ఈ రమేష్, అంబర్పేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య,మహేష్, బాబు, ఏఎంఓహెచ్ డా.హేమలత తదితరులు ఉన్నారు.

సమగ్ర కుల సర్వే నిర్వహించి, ఓబీసీల సాధికారత కోసం డేటాను ఉపయోగించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమం దేశానికి దిశా నిర్దేశంగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే ప్రథమంగా మొదలుపెట్టి



విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో బాలాగౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

*–శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):*

## ఏసీబీకి చిక్కిన ఫారెస్ట్ అధికారులు

### అటవీ భూమి నుండి మట్టిని తోలుకునేందుకు 30వేల లంచం




**ఇల్లందు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం కొమరారం అటవీశాఖ రేంజ్ అధికారి ఉదయ్ కిరణ్, బీట్ ఆఫీసర్ హీరాలాల్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. రోడ్డు నిర్మాణం కోసం అటవీ భూమి నుంచి మట్టిని తోలుకునేందుకు ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.30 వేలు డిమాండ్ చేశారు. దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో మంగళవారం అతడి నుంచి ఇద్దరు ఫారెస్ట్ అధికారులు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు.

## నాగారంలో పాడైపోయిన వస్తువుల వేలం

**నాగారం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** కమిషనర్ నాగారం పురపాలక సంఘం, మేడ్చల్–మల్కాజ్ గిరి జిల్లా తమ అధీనంలో గల పనికి రాని, పాడైపోయిన



మెటీరియల్స్ ను ఈనెల 21న కమిషనర్ చే గాని లేక వారి అధికారము పొందిన వారిచే గాని బహిరంగముగా వేలము జరుపుటకు నిర్ణయించబడినది. కావున వేలములో పాల్గొనదలచిన వారు కమీషనర్ నాగారం మున్సిపాలిటీ పేరు మీద రూ.1.5 లక్షల ధరావతు ఒకటేడీడీ రూపంలో 21వ తేదీలోగా సమర్పించవలేయును. ఇట్టి వేలం పాటకు ప్రభుత్వం వారి విలువ రెండు లక్షలు ఈ బహిరంగ వేలంలో పాల్గొను దరఖాస్తు దారులు నియమ నిబంధనలు, ఇతర వివరాలకై నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో పని దినమున కార్యాలయ పని సమయంలో సంబంధిత అధికారులను కలిసి పూర్తి సమాచారం తెలుసుకోవాలని తెలిపారు.

## నాగారంలో నందమూరి తారకరత్న వర్ధంతి



**నాగారం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీలో టీడీపీ నాగారం పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు కొండా జంగారెడ్డి ఆధ్వర్యంలో నందమూరి తారకరత్న 2వ వర్ధంతి సందర్భంగా సంతాపం తెలియడం జరిగింది. ఈ సందర్భంగా కొండా జంగారెడ్డి మాట్లాడుతూ నందమూరి తారకరత్న సేవలు మరువలేనివని, ఆయన నిత్యం పేద బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించే నాయకుడని ఆయన అన్నారు. ఆయన మరణించి 2 సంవత్సరాలు అయినా ఆయనను ఇంకా ప్రజలు స్మరిస్తున్నారంటే ఆయన చేసిన సేవలను ప్రజలు మరువలేక పోతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో దమ్మాయిగూడ మాజీ అధ్యక్షులు, కృష్ణారావు ఉమాశంకర్ గౌడ్, ప్రవీణ్ కోటేశ్వరరావు,రాజేష్ గౌడ్,రామయ్య, ఆంజనేయులు, బ్రహ్మం చౌదరి, వెంకటేష్ గౌడ్, బాలాజీ చౌదరి,సుదర్శన్ అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష



**బెల్లంకొండ, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** అచ్చంపేట మండలంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పైక్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ మండలాల ముఖ్యనాయకులు, కో ఆర్డినేటర్లతో జరిగిన సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు కెకె చౌదరి,నల్లపాటి రాము పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పై ముఖ్య నాయకులు,కో ఆర్డినేటర్లకు పలు సూచనలు చేసిన నియోజకవర్గ పరిశీలకులు ప్రతి ఒక్క ఓటర్ ని కలిసి కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల కోసం చేస్తున్న కార్యక్రమాలను వివరించి కూటమి అభ్యర్థికి ఓటు వేసేలా పని చేయాలని ప్రతి ఓటర్ ను కలిసి వారి వివరాలను బోట్ లో నమోదు చేసేలా కో ఆర్డినేటర్లు పని చేయాలన్న కెకె చౌదరి,రాము కూటమి అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిచేల ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, క్రోసూరు మండల పార్టీ అధ్యక్షులు షేక్ భాషా, బెల్లంకొండ మండల అధికార ప్రతినిధి వెన్న వెంకట రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇంటిపన్ను వసూళ్లు, త్రాగునీటి సమస్యలపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** గ్రామాల్లో వేసవి తాగునీటి సమస్యల నివారణ, ప్రాపర్టీ టాక్స్ వసూళ్లు, రేషన్ కార్డుల పరిశీలన, వసతి గృహాల తనిఖీలు, ఇందిరమ్మ హౌసింగ్ పనుల పురోగతి వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం కలక్టర్ కార్యలయంలో వీడియో నిర్వహించారు. ఈసందర్భంమండల స్పెషల్ ఆఫీసర్లు, మండల పరిషత్ అధికారులు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్షంచారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యను సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో త్రాగునీటి వనరులను ముందుగానే గుర్తించి, ఎక్కడ నీటి ఎద్దడి ఎక్కువగా ఉందో అటువంటి ప్రాంతాల్లో తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. మండల, గ్రామస్థాయిలో సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సరఫరాకు అవసరమైన పైప్‌లైన్ మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఇంటిపన్ను వసూళ్లు 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, టాక్స్ చెల్లింపు అవసరాన్ని తెలియజేయాలని అన్నారు. గ్రామాల్లో ఇంటి యజమానులు, ఇంటిపన్ను చెల్లించేందుకు ముందుకు రావాలని కోరారు. రేషన్ కార్డుల వెరిఫికేషన్




పూర్తిగా పారదర్శకంగా జరగాలని పెర్కొన్నారు.అర్హులైన వారికి మాత్రమే రేషన్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం, పూర్తి అయిన ఇండ్లు, నిర్మాణ దశలో ఉన్న ఇండ్ల వివరాలుపై సమీక్ష చెపటాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి అనే వివరాలు అందజేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి సంబంధించి పూర్తి సమాచారం అధికార యంత్రాగణానికి అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల ప్రత్యేకాధికారులు, పాఠశాలలను, గురుకులాలు సంక్షేమ వసతి గృహాలను క్రమంతప్పకుండా తనికీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, గుణాత్మకమైన విద్య అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి డి పిఓ సాయిబాబా ట్రైనీ కలెక్టర్ మనోజ్, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేపల చెరువుల తనిఖీలు

**బిక్కవోలు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలానికి చెందిన అన్ని చేపల చెరువులపై మంగళవారం అధికారులు తనిఖీలు అనుమానం వున్న చోట పరీక్షలు నిర్వహిస్తున్నారు అయితే గతంలో ఈ చేపల చెరువులపై అనేక ఆరోపణలు ఉన్న గత ప్రభుత్వంలో బిక్కవోలు మండలానికి చెందిన ఒక అధినాయకుడి అండదండలతో అక్రమ చేపల పెంపకం భారీగా జరిగాయని ఆరోపణలు గట్టిగానే ఉన్నాయి. అధినాయకుడు గ్రామానికి చెందిన ఒక గ్రామాధికారి సహాయంతో అక్రమ చేపల పెంపకం జరిగేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఎవరైనా వీటిపై విచారణ చేపడితే బెదిరింపులకు గురి చేసే వారని పేర్కొన్నారు. ఇప్పటికీ కూడా కొన్ని చేపల చెరువులకు అనుమతులు లేకుండానే దర్జాగా నిర్వహిస్తున్నారని కొన్ని చెరువులకు ఇప్పటికీ రైతు భరోసా అందుతుందని అధికారులు కూడా ఆ అదినాయకుడి కి భయపడి గమ్మున ఉన్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అప్పటినుండి కూడా కోడి వ్యర్థాలను చేపల కు మేతగా వెయ్యడం జరుగుతుందని ఇక్కడి ఆరోపణలు అయితే ఇప్పుడు కోళ్లకు బ్లడ్ ఫ్లూ వ్యాధి రావడం ఇప్పటికీ కోడి వ్యర్థాలను చేపలకు మేతగా వేస్తున్నారని ఆరోపణలు ఉండడంతో బిక్కవోలు సబ్ ఇన్స్పెక్టర్ వి.రవిచంద్ర కుమార్, సంబంధిత అధికారులు చెరువుల తనిఖీ చేపట్టారు



ఈ తనిఖీల్లో భాగంగా దాడులు నిర్వహించి వివరాలను సేకరించారు. ఇంకా నీళ్ల చాంపిల్స్ తీసుకుని అలాగే మరికొన్ని పరీక్షలు నిర్వహించవలసి ఉందని నిర్వహించిన అనంతరం, కోడి వ్యర్థాలు వేస్తున్నట్టు నిర్ధారణ కాగానే కఠిన చర్యలు ఉంటాయని అదే విధంగా వాతావరణాన్ని కలుషితం చేస్తున్న ఈ చాపల చెరువులపై సరైన పత్రాలు లేనియెడల వారిని కఠినంగా శిక్షిపడేలా చెయ్యడం జరుగుతుందని ఎస్ఐ రవిచంద్ర తెలిపారు. ఎట్టకేలకు ఈ చేపల చెరువులపై చర్యలు చేపట్టడంతో ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జీవితాలను నిలబెడుతున్న భరోసా సెంటర్

### హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా, పట్నాయక్ ఎస్పీ యోగేష్

**నారాయణపేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి నగర్ కాలనిలో జిల్లాలోని బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ను ప్రారంభించి సంవత్సరా కాలం పూర్తి అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ యోగేష్ తో కలిసి హాజరైయ్యారు. వారికి భరోసా సెంటర్ పనితీరు గురించి వివరించి సంవత్సర కాలంలో భరోసా సెంటర్లో మొత్తం 71 కేసులు నమోదు కాగా ఫోక్సో గ్రేవ్-51, నాన్ గ్రేవ్-09, రేప్ కేసులు-11 నమోదు చేసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని బాధిత మహిళలకు, అమ్మాయిలకు అండగా ఉంటూ వారికి నిరంతరం రక్షణ కల్పించాలని, బాధితులకు న్యాయపరమైన సూచనలు,



కౌన్సిలింగ్ అందించి వీటితోపాటు భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి వారికి సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడేలా చూడాలని భరోసా సెంటర్ టీం సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు న్యాయం జరిగేలా చూడటం జరుగుతుందన్నారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి, ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు.

# ఈనెల 20న.. వామపక్షా పార్టీ జిల్లా సదస్సు

### వామపక్ష పార్టీల సమావేశం నిర్ణయాలను వెల్లడి సిపిఎం జిల్లా కార్యదర్శి

**కడప, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** జిల్లా కార్యాలయంలో కడప జిల్లాలోని “వామపక్ష పార్టీల ఉమ్మడి సమావేశం” కామ్రేడ్ బి.ఓబయ్య అధ్యక్షతన జరిగింది. కడప జిల్లాలోని ఐదు వామపక్ష పార్టీలైన సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర, సిపిఐ (ఎం.ఎల్.న్యూడెమోక్రసీ) నాయకులు డబ్ల్యు.రాము, అంకన్న, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జె.జయవర్ధన్, ఆర్.ఎస్.పి.రాష్ట్ర కన్వీనర్ కె.సుబ్బరాయుడు, సిపిఐ (ఎం.ఎల్. లేబరేషన్)



జిల్లా సమన్వయకర్త బి.ఓబయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, వి.అన్వేష్, 5 వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు. ఐదు వామపక్ష పార్టీల జిల్లా ఉమ్మడి సమావేశం నిర్ణయాలను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేస్తూ 2025 బిజెపి ప్రభుత్వ కేంద్ర బడ్జెట్ను, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గారు అణగారిన ప్రజల వ్యతిరేక పొలిటికల్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారని ఆరోపించారు. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ 2025 ఫిబ్రవరి 20వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు, కడప స్థానిక రామకృష్ణ నగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయం మీటింగ్ హాల్ నందు, కడప జిల్లా లోని 5 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో “జిల్లా ఉమ్మడి సదస్సు” నిర్వహించటానికి వామపక్షాల ఉమ్మడి సమావేశం నిర్ణయించిందని తెలిపారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ దేశ ప్రజల్లో 70 శాతం అణగారిన ప్రజలను విస్మరించిందని, మధ్యతరగతి ప్రజలను కలల్లో భ్రమలకు గురి చేసే విధంగా ఉందని తెలిపారు. 145 కోట్ల దేశ ప్రజలలో 70 కోట్ల మంది ప్రజలను ఈ బడ్జెట్ విస్మరించిందని నిరసన తెలిపారు. గ్రామీణ నిరుపేదల ఉపాధి హామీ పథకాన్ని నీరుగాడ్చిందని, మోడీ “వీక్షిత భారత్” నిధులు తగ్గుతూ వస్తున్నాయని, మధ్యతరగతి ఓటు రాజకీయాల బడ్జెట్ గా ఉందన్నారు. వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికల ముందు భ్రమలకు గురి చేసే బడ్జెట్ గా ప్రవేశపెట్టారని విమర్శించారు. భారత కార్పొరేట్ల పెరుగుదలకు బడ్జెట్లో 42% ప్రజాధనాన్ని దోచిపెట్టే విధంగా ఈ బడ్జెట్ సాధారణ ప్రజలకు అర్థం కాకుండా “అంకెల గారడి బడ్జెట్” గా ప్రవేశపెట్టారన్నారు. ఈ బడ్జెట్లో ప్రాజెక్టులకు, శాస్త్ర, సాంకేతిక పరిశోధనలకు, దీర్ఘకాలిక అభివృద్ధికి నిధులు విస్మరించారన్నారు. ఆశ్రిత పెట్టుబడిదారులకు లాభాలు నిర్ధారించబడిన బడ్జెట్ గా ఈ బడ్జెట్ను ప్రజా అనుకూల ఆర్థిక శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారని గుర్తు చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే అసమానతల భారత్గగా మార్చుతున్న మోడీ బడ్జెట్ గా దీన్ని చూడాలన్నారు. సుమారు 11 లక్షల 50 వేల కోట్ల బడ్జెట్ గా ప్రవేశపెట్టారని, రోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి భారీగా పడిపోతోందని, కార్పొరేట్ల లాభాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రభుత్వ ఆర్థిక సలహాదారుల కమిటీ బడ్జెట్కు ముందు ప్రకటించిన ఆర్థిక సర్వే రిపోర్టును పరిగణలోనికి తీసుకోకుండా ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టారన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ ఎన్.డి.ఏ.ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గార్ల వద్ద ఆర్థిక వేత్తల ప్రశ్నలకు సమాధానం లేదన్నారు. ప్రతి సంవత్సరం 8 లక్షల ఉద్యోగాలు పెంచుతామన్నారు, ఎక్కడ పెంచలేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు టాక్స్ మినహాయింపులు అత్యధికంగా మాత్రం పెంచారన్నారు. అదనంగా ఈ ఏడాది బడ్జెట్లో టాక్స్ పేయర్స్ పై మరిన్ని భారాలు వేశారన్నారు. ఎఫ్.డి.ఐ.లు ప్రభుత్వం వద్ద 44 వేల కోట్ల నుండి కేవలం 20 వేల కోట్లకు ఎందుకు తగ్గిపోయాయో ఈ బడ్జెట్లో తెలుపలేదన్నారు. ఇది పొలిటికల్ బడ్జెట్ అన్నారు. ఢిల్లీ ఎన్నికలు, బొంబాయి కార్పొరేషన్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఓట్ల కోసం, మధ్యతరగతి ప్రజలను భ్రమలకు గురి చేసి, ఓట్లను ఆకట్టుకోవడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ గా ఉందన్నారు. బడ్జెట్లో క్యాపిటల్ ఎక్స్ పెండిచర్ 20 శాతం గాను, రెవెన్యూ ఎక్స్ పెండిచర్ 26 శాతం గాను చూపించారని ఎద్దేవ చేశారు. వామపక్షాల సదస్సుకు అన్ని వర్గాల, ప్రజా సంఘాలు కార్యకర్తలు, నాయకులు వచ్చి హాజరై జయప్రదం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.


## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అన్న దానం



**శామీర్ పేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరఫున గౌడ సంఘం ఆధ్వర్యంలో అలాగే శామీర్ పేట గ్రామంలోని జై మాతాజీ కిరాణా జనరల్ స్టోర్ వారు 25 కిలోల బియ్యం, తూముకుంటకు చెందిన నరసింహ వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో గల్లంతైన యువకుడి మృత దేహం లభ్యం

**శామీర్ పేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** చెరువులో గల్లంతయిన రెండవ యువకుడి మృతదేహం ఎట్టకేలకు మంగళవారం లభించింది. శామీర్ పేట మండలం పొన్నాల గ్రామ పరిధిలోని శ్రీ గండి చిత్తారమ్మ చెరువులో యువకులు గల్లంతైన సంగతి పాఠకులకు విధితమే. మంగళవారం ఉదయం రెండవ యువకుడు పాలసంతల బాలు మృతదేహం చెరువులో తేలగా పోలీసులు బయటకు తీశారు. మృతదేహానికి శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం



నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్నీ కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## తూప్రాన్ లో కార్డన్ సర్చ్



**తూప్రాన్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని డబుల్ బెడ్రూంలో కార్డెన్ సెర్చ్ ను డిఎస్పి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒక్కొక్క టీమ్ కు ఒక ఎస్సై తోపాటు సిబ్బంది ఉండి డబుల్ ఇళ్లలో తనిఖీలు నిర్వహించడం జరిగింది, ముఖ్యంగా ఇందులో సరైన పత్రాలు లేకుండా 92 వెహికల్ నాలుగు ఆటోలు ఉన్నాయని వీటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది, ఇందుకుగాను సంబంధిత వాహనదారులకు ఒక నోటీసులు జారీ చేసి తక్షణమే వెహికల్ సంబంధించిన పత్రాలను తీసుకొని వచ్చి చూపినట్లయితే తిరిగి వారికి వాహనం ఇవ్వడం జరుగుతుందని డి.ఎస్.పి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ లో సీఐ రంగాకృష్ణ, లోకల్ ఎస్ఐ శివానందం, వివిధ ప్రాంతాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## డీఎంహెచ్ఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం



**శామీర్పేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ సీ.ఉమా గౌరి డీఎంహెచ్ఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కీసర, మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, జిల్లా ఆరోగ్య కార్యక్రమ అధికారులు, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో పనిచేస్తున్న డిప్యూటీ సివిల్ సర్జన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజలకు మరింత చేరువ అయ్యేలా అవసరమైన సూచనలు డాక్టర్ ఉమా గౌరి అందించారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మహారాష్ట్ర నుండి విశాఖపట్నం ద్విచక్ర వాహన యాత్ర చేపట్టిన చత్రపతి శివాజీ వారసులు, శివాజీ సైన్యం మంగళవారం అశ్వారావుపేటకు చేరుకోవడంతో వారికి అశ్వారావుపేట హిందూ సంఘం ఘన స్వాగతం పలికి భారీ శివాజి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి వందకు పైగా ద్విచక్ర వాహనాలతో అశ్వారావుపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శోభాయాత్రలో గ్రామస్థులు కాషాయం కండువా, టోపీలు ధరించి శివాజి మహరాజ్ కు జేజేలు కొడుతూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజి మహరాజ్ చరిత్ర, హిందూ సామ్రాజ్యం ఏర్పాటుకు ఆయన చేసిన యుద్ధాలు, వీరోచిత పోరాటలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హిందువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల కస్టడీలో.. అక్రమంగా భూమిని ఆక్రమించిన నిందితులు



**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** కరీంనగర్ కట్టరాంపూర్ కు చెందిన సర్వేనెంబర్ 954 లో నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి తప్పుడు హద్దులు చూపుతూ అసలు యజమాని అయిన బాధితుడి భూమిని పలువురికి విక్రయించిన ఘటనలో 13 మందిపై కేసు నమోదు కాగా, వారిలో ప్రధాన నిందితులైన నలుగురిని కరీంనగర్ మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన బల్మూరి రమణ రావు కరీంనగర్ గణేష్ నగర్ కు చెందిన దాసరి సంజీవ రెడ్డి, దాసరి బుచ్చి మల్లా రెడ్డి,కరీంనగర్ క్రిస్టియన్ కాలనీ కి చెందిన మొహమ్మద్ బషీర్ లను కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి కోటేశ్వర్ ఈ నెల 14వ తేదీ శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి, రిమాండు విధించగా కరీంనగర్ జైలుకు తరలించిన విషయం విధితమే. అయితే ఈ కేసుకు సంబందించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను అందులో ముగ్గురు నిందితులను కరీంనగర్ మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన బల్మూరి రమణ రావు కరీంనగర్ గణేష్ నగర్ కు చెందిన దాసరి సంజీవ రెడ్డి కరీంనగర్ క్రిస్టియన్ కాలనీ కి చెందిన మొహమ్మద్ బషీర్ లను మంగళవారం పోలీసు కస్టడీ కి తీసుకుని నిందితుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించి ఈ కేసుకు సంబందించిన పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్న కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.కోటేశ్వర్, ఎస్సై రాజన్న.

## బీసీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ ప్రారంభం



**ముస్తాబాద్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిసి స్టడీ సర్కిల్ సెంటర్ లో ఆర్ఆర్బి, ఎస్ఎస్సి బ్యాంకింగ్ లలో ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణా తరగతులు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా తరగతులను ప్రారంభించి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భముగా డైరెక్టర్ వెంకట స్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నిరుద్యోగ యువతకు బిసి స్టడీ సర్కిల్ వరం లాంటిదని ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేలబస్ పూర్తి అవగాహన చేసుకొని ప్రణాళిక ప్రకారం చదవాలని పేర్కొన్నారు, రాష్ట్ర, సెంట్రల్ ఉద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు.వీక్లీ టెస్టులు, గ్రాండ్ టెస్ట్ లు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమములో కో ఆర్డినేటర్ హరీష్,సురేష్, కిరణ్మయి, దివ్య, మురళి, ప్రసాద్, అనిత, ఫాకల్టీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది కాంగ్రెస్ పాలనలో ఎవరికి ప్రయోజనం లేదు

### 15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు

### ఆమనగల్ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు

**రంగారెడ్డి, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు ఢిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార విస్తరణ దిశగా కేబీసీ గ్లోబల్ లిమిటెడ్


KARDA™ CONSTRUCTIONS BUILDERS & DEVELOPERS

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** కేబీసీ గ్లోబల్ లిమిటెడ్, బీఎస్ ఈ నెల 15న జరిగిన థీమ్ మీటింగ్ లో నిర్మాణ, స్థిరాస్తి అభివృద్ధి వ్యాపారంలో పాల్గొన్న డైరెక్టర్ల బోర్డు 1:1 నిష్పత్తిలో బోనస్ ఇష్యూకు(రూ.1 చొప్పున పూర్తిగా చెల్లించే ప్రతి ఈక్విటీ షేరుకు ఒక బోనస్ ఈక్విటీ షేరు) కంపెనీ వాటాదారుల ఆమోదానికి లోబడి ఆమోదం తెలిపిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో విస్తరణ ప్రణాళికలు, రుణ తగ్గింపులను వేగవంతం చేసే ప్రణాళికలతో వ్యాపార కార్యకలాపాలను పునరుద్ధరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ పేరును ధరన్ ఇన్ ఫ్రా-ఈపీసీ లిమిటెడ్ గా లేదా ఆర్ వోసీ ఆమోదించిన మరో పేరుగా మార్చాలని డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించిందని తెలిపారు. యూకేకు చెందిన కేబీసీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఛైర్పర్సన్ గా నరేశ్ కర్దా నియామకానికి కంపెనీ ఆమోదం తెలిపిందన్నారు.

# ఆధునిక పద్ధతులు పాటించి.. లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సింగరేణి, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** ఆధునిక పద్ధతులను పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్,సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై మాట్లాడారు. చీమలపాడు గ్రామంలో వెంకటేశ్వర్లు రైతుకు చెందిన పామాయిల్ పంటను,శ్రీనివాసరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.డ్రాగన్ ఫ్రూట్ పంట, ఆయిల్ పామ్ సాగు, విద్యుత్, ఇతర సమస్యలపై పంట పొలం వద్ద చెట్టు నీడన క్రింద కూర్చొని జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి వసతి ఎంత వరకు ఉంది, పంటల దిగుబడి, రైతులకు గిట్టుబాటు అవుతుందా వంటి పలు అంశాలను ఆరా తీసి పలు సూచనలు చేశారు. అటవీ ప్రాంతమైనందున విద్యుత్ కనెక్షన్లు పొలాలకు అధికంగా లేవని, సబ్సిడీతో పొలాల వద్ద మోటార్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడతామని అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన ప్రతి రైతుకు సోలార్ ప్యానల్స్ దశల వారీగా ఏర్పాటు చేస్తామని అన్నారు.ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకు కోతుల సమస్య ఉందని, సోలార్ ఫెన్సింగ్ వేయడం ద్వారా సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ రైతులకు సూచించారు.డ్రాగన్ ఫ్రూట్ పంట ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకున్న కలెక్టర్, రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసేలా కార్యాచరణ చేయాలని వ్యవసాయ అధికారిని



ఆదేశించారు. మోర్, డి మార్ట్ వంటి షాపులతో మాట్లాడి పెద్దగా పంట పండే గ్రామాలకు నేరుగా వచ్చి కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు.డ్రాగన్ ఫ్రూట్ పంట ఒకసారి వేస్తే 20 సంవత్సరాల వరకు పంట వస్తుందని, నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసేలా చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రజలకు కూడా డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పంపిణీకి చర్యలు చేపట్టాలని అన్నారు.డ్రాగన్ పంటల వద్ద సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రైతు పొలాల సాయిల్ టెస్టింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. వేసవి కాలంలో మట్టి పరీక్షలు చేయాలని, రాబోయే నెల నుంచి సామర్థ్యం ప్రకారం మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.అటవీ రక్షణ చట్టాల కారణంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. రైతులకు అవసరమైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు.రైతుల పంటలు ఎండిపోకముందే ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు.గ్రామంలో రోడ్డు సమస్య ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అటవీ నిబంధనలకు లోబడి గ్రామాలలో అవసరమైన మట్టి రోడ్ల ఏర్పాటుకు ఉపాధి హామీ క్రింద చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనర్హులకు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందితే వివరాలు అందిస్తే విచారించి చర్యలు చేపడతామని,అదే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని, మొన్న పెట్టిన జాబితా తొలి జాబితా మాత్రమేనని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.ఉపాధి హామీ క్రింద రైతులకు నీటిగుంటలు ఏర్పాటుకు అవకాశం ఉందని, అవసరం, ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారి పొలాలలో ఉపాధి హామీ నిధులు వినియోగించి నీటి గుంటలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభలలో తీర్మానం చేస్తే పనులు ప్రారంభమవుతాయని అన్నారు.చెరువు నీళ్లు వినియోగించేలా చెక్ డ్యాం నిర్మాణ అవకాశాలు పరిశీలిస్తామని అన్నారు.సన్న రకం వడ్లకు సంబంధించి బోనస్ నివేదికలు ప్రభుత్వానికి అందాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.రైతు రుణమాఫీ సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి మండల తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, పంచాయతీ సెక్రటరీ కె.రామకృష్ణ, ఆర్ ఐ, ఏ.పి ఓ., సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ లో విషం తాగిన శ్రీదేవిని పరామర్శించిన నేతలు



**గోకవరం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ ప్రాంగణంలో పురుగుల మందు త్రాగి కాకినాడ జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న దళిత మహిళ మందపల్లి శ్రీదేవిని కలసి పరామర్శించారు. డాక్టర్లను ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యసేవలు అందించి ఆమెను కాపాడాలని కోరారు. కుమార్తెలను బంధువులను అడిగి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. బంధువులు చెప్పిన వివరాల ప్రకారం ముత్తా గోపాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉండగా వీరికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వేసిన ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో వీరి స్థలం ఫ్లై ఓవర్ లో పోయిందన్నారు. ఆ పక్కనే వేరొక స్థలాన్ని వీరికి అప్పటి ఎమ్మార్వో 200 గజాల స్థలం ఇవ్వగా దాంట్లో నివాసం ఉంటున్నామని చెప్పారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నల్లమిల్లి వెంకట రామరెడ్డి, కాపు సమాజానికి చెందిన గుర్రాల నాగేంద్రప్రసాద్, అతని కుమారుడు గుర్రాల సత్య అనిల్ కుమార్ దొంగ డాక్యుమెంట్ సృష్టించి స్థలం ఖాళీ చేయాలని కోర్టు నుంచి ఆర్డర్ వచ్చిందని వారిని బెదిరించడం బెదిరించారు అన్నారు. ఆర్డర్లో వీళ్ళు ఉన్న సర్వే నెంబర్ కాకుండా వేరే సర్వే నెంబరు ఉందని మీ భూమి ఇది కాదని ఎంత చెప్పినా వినకుండా తమకున్న రాజకీయ పలుకుబడితో ఖాళీ చేయించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వారి హామీ ఇచ్చినా న్యాయం జరగదేమో ఉన్న ఆందోళనతో పురుగుల మందు తాగినట్లు చెప్పారు. కలెక్టర్ పూర్వపరాల పరిశీలించి దస్తావేజు డాక్యుమెంట్స్ అన్నీ పరిశీలించి బాధితురాలీ కుటుంబానికి న్యాయం చేయాలని వరప్రసాద్ డిమాండ్ చేశారు.

## డయాలసిస్ కేంద్రాన్ని డయాలసిస్ బాధితులు సద్వినియోగం చేసుకోండి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత



**శంషాబాద్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాన్ని మూత్రపిండ వ్యాధి బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత డాక్టర్ల సూచనల మేరకు టెక్నీషియన్లు రోజుకు 24 గంటలు డయాలసిస్ కేంద్రంలో అందుబాటులో ఉంటూ మూత్రపిండాల అనారోగ్య సమస్యలు ఉన్నవారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఐదు పడకలలో విడతలవారీగా ఐదు మందికి నాలుగు విడతలుగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. పేద ప్రజలు డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవడంతో, ఆర్థిక భారం తగ్గుతుందని గుర్తు చేశారు. ఆరోగ్య కేంద్రంలో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి తనతోపాటు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల స్థాయి ఇంకా పెంచడానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.

## వర్గీకరణతో ఏ కులానికి అన్యాయం జరగదు





### మంత్రి దామోదర రాజనర్సింహ సన్మానించిన నేతలు

### మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

భువనగిరి ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్): మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లు ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి త్వరలోనే చట్టరూపం దాల్చాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులతో దామోదర రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులను కలిసి బొక్కేతో శాలువాతో సన్మానం చేసి ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా మాదిగ మాది అనుబంధ కులాల్లో విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని వర్గీకరణ వల్ల ఏ కులాన్ని కూడా అన్యాయం జరగదని దామోదర రాజనర్సింహ తెలిపారు బేగంపేటలోని టూరిజం ప్లాజాలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు మాదిగ అనుబంధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం దేశంలోని ఎస్సీ వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల కోసం జరిగిన పోరాటంలో అమరులైన వారి కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం కవ్వంపల్లి సత్యనారాయణ, లక్ష్మి కాంతారావు మాజీ మంత్రులు మోత్కుపల్లి నరసింహులు చంద్రశేఖర్ ఆచార్య మల్లేశం మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు అణగారిన కులాల్లో సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా సెన్సెస్ 2011 ఆధారంగా వర్గీకరణ చేయడం జరిగింది. ఈ వర్గీకరణ వల్ల ఎవరికి కూడా ఇలాంటి అన్యాయం జరగలేదు. ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీము అక్తర్ రిపోర్ట్ ప్రకారం అమలు చేయడం జరిగింది. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక గట్టి నిర్ణయం తీసుకొని అసెంబ్లీలో ఆమోదం చేయించారు 2011వ సెన్సెస్ ప్రకారము ఎస్సీ కులాలు దాదాపు 53 లక్షల జనాభాలో దృష్టిలో పెట్టుకొని మాదిగలు, మాదిగ ఉపకులాలు వారికి చెందాల్సిన సరైన న్యాయం ప్రకారం 3 గ్రూపులుగా ఏర్పాటు చేయడం జరిగింది గతంలో 2000 సంవత్సరంలో ఏ బి సి డి ఎస్ సి వర్గీకరణ సరైన మార్గంలో జరగలేదని కోర్టు తీర్పు వల్ల 2004 రద్దు చేయడం జరిగింది.2005 సం. లో డా.వైయస్ రాజశేఖర రెడ్డి, ఉష మెహ్రా కమిషన్ వేసి రాజ్యాంగ బద్దంగా ఎస్సీ వర్గీకరణను చేయాలని పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతము మూడు గ్రూపులలో మొదటిదైన దానిలో 15 ఉపకులాలు 1,75 625 జనాభా గల కమ్యూనిటీకి ఒక శాతంగా రెండో గ్రూపులో 18 మాదిగ ఉప కులాలను 32 లక్షల 74, 377 జనాభా గల 9 శాతంమరియు మూడో గ్రూపులో 26 కులాలు 17 లక్షల 71 వేల 766 జనాభా కు 5 శాతం గా వర్గీకరణ చేపట్టడం జరిగింది మొత్తం మొత్తం 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించడం జరిగింది. దేశంలోనే ప్రప్రదంగా చేసినటువంటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కులాలు మాదిగ ఉపకులాలు అందరూ కూడా ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని బర్రె జహంగీర్ గారు తెలిపారు. గతంలో జస్ట్ రామచంద్రరాజు1981 జనాభా ప్రతిపాదికన సామాజిక వెనుకబాటుతను అక్షరాస్యత వృత్తుల ఆధారంగా ఎస్సీ కులాలను నాలుగో వర్గాలుగా విభజించారు కానీ నేడు రేవంత్ రెడ్డి గప్రభుత్వం మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసి శాసనసభలో ఆమోదం తెలిపారు 2011 సెన్సస్ ఆధారంగా మొత్తం ఎస్సి కులాలు 52 లక్షల 17 వేల 768 మంది జనాభా ఉంది దీనిని పూర్తిగా వర్గీకరణ మూడు భాగాలుగా వర్గీకరించడానికి ముఖ్యంగా జనాభా ప్రాతిపదికన విద్యా ప్రాతిపదికన వృత్తి ప్రాతిపదికన ఉద్యోగ ప్రాతిపదికన ఆర్థికపరమైన స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ఎంపరికల్ స్టడీస్ ద్వారా అందరిని అన్ని కులాలను వెనుకబడిన కులాలను గుర్తిస్తూ సాధ్యాసాధయాలను వర్గీకరించడం జరిగింది ముఖ్యంగా గ్రూపు ఒంట్లో చాలా వెనుకబాటుతనానికి గుర్తు అయినటువంటి 3.28 శాతంగా పాపులేషన్ ఉంది దానికి ఒక శాతం రిజర్వేషన్ను ప్రభుత్వం వారు ఆమోదించారు అలాగే గ్రూపు రెండవ దానిలో 62 పాయింట్ 7.4 8 శాతం గా ఉన్నటువంటి జనాభాను దృష్టిలో పెట్టుకుని 9శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. అలాగే గతంలో ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్నత స్థితి చేరుకున్నటువంటి గ్రూపును 33.96 శాతంగా ఉన్న జనాభాను దృష్టిలో పెట్టుకొని ఐదు శాతంగా ఇస్తూ వర్గీకరణ చేయడం జరిగింది నిన్న జరిగిన టూరిజం ప్లాజాలో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు ఎస్సీ వర్గీకరణ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సమర్పించారు. దీనిపైన కొందరు వ్యక్తులు కావలసికొని చేస్తున్నటువంటి నిరాధార ఆరోపణలు ఖండిస్తూ వివరణలో ఇవ్వడం జరిగింది గత 2000 సంవత్సరంలో 1981 జనాభా జనాభా ప్రాతిపదిక సామాజిక వెనుకబడుతనం అక్షరాస్యత వృత్తుల ఆధారంగా సి కులాలు నాలుగు వర్గాలుగా వివరించారు. ప్రస్తుతము ఫిబ్రవరి 4వ తేదీ 2025 నాడు తెలంగాణ సాధన సభలో రేవంత్ మంత్రివర్గ సహచరులు అందరూ కలిసి ఎస్సీ వర్గాలను వర్గీకరణలను మూడు బాగా మూడు గ్రూపులుగా వర్గీకరించడం జరిగింది.ఎస్సీ ఉప కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించినందులకు గాను దామోదర్ రాజనర్సింహ గారిని ఎస్సీ కులాల నాయకులు శ్రీ బండ రవి వర్ధన్, తొంట సత్యనారాయణ, కోటేశ్వరి, తొంట కృష్ణ, బొడ్డు కృష్ణ, శ్రీ బుగ్గ మైసయ్య, బండారు అశోక్ వర్ధన్ అందరూ కలిసి మంత్రికి అభినందనలు తెలపడం జరిగింది.

## గుణాత్మకమైన విద్యను అందించడానికి కృషి

### కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి షరీఫ్




**తాండూరు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండలం గ్రామీణ ప్రాంత ప్రజలతో కూడుకుని ఉన్నది కావున విద్యార్థులకు విద్యను అనుసరించి ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించి, గుణాత్మకమైన విద్యను అందించడానికి కృషి చేయాలని పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఎండి షరీఫ్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. రిసోర్స్ పర్సన్ ఉపాధ్యాయులు మోహిద్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను అనుసరించి వివరంగా అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. వీరితోపాటు తదితర ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలలో విద్యార్థులకు నేర్పిస్తున్న విద్యా పద్ధతులను ప్రదర్శన ద్వారా ప్రదర్శించారని వివరించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రాములు పర్యవేక్షించారని అన్నారు. మంగళవారంతో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగిసిందని వెల్లడించారు. విద్యార్థులు చదువులో శ్రద్ధ వహించే విధంగా ఉపాధ్యాయులు తమ ప్రయత్నం చేయాలని సూచించారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు ఖాయం

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్): అర్థంలేని హామీలతో సీఎంరేవంత్ ఆయన గందరగోళానికి గురికావడమే కాకుండా, ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఈటెల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బీజేపీకి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పీఆర్సీ ఏమైంది. డీఏలు ఏమయ్యాయని నిలదీశారు. సీపీఎస్ విధానంపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారని అడిగారు. గతంలో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపిస్తే ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. బీజేపీ పాలనలో దేశం సుభిక్షమని. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయలకు అండగా ఉంటామని సమస్యల పరిష్కారానికి కొట్లాడతామని స్పష్టం చేశారు. కులాన్ని విస్మరించలేమని.. కుల గణన జరగాలన్నారు. కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే అధికారికంగా లెక్కలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బూమరాంగ్ అవుతోందన్నారు. 2011 జనాభా లెక్కలకు ఇప్పటి లెక్కలకు పొంతన లేకుండా చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని.. డ్రామా కంపెనీలా చేయవద్దని హితవుపలికారు. ఈ దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ దేశంలో ఎన్నడైనా ఎక్కడైనా కాంగ్రెస్ బలహీన వర్గాలకు పదవులు కట్టబెట్టిందా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో లేదా ఇప్పుడు బలహీన వర్గాలకు చెందిన నేతలు ముఖ్య మంత్రులయ్యారా అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకుకి సిద్ధంగా ఉందని వెల్లడిరచారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, లగచర్ల భూములు ఇలా ప్రతి విషయంలోనూ రేవంత్ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే రోజులలలో కాంగ్రెస్ ఎన్నికల హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, కొట్లాడతామని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

## రోగులకు రొట్టెలు పాలు, పండ్లు పంపిణీ



**గోకవరం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగు తున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొడ్డులు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా ఏడాది నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం యధావిధిగా అయన సిబ్బంది రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, డాక్టర్ వనజా, రామసేన సిబ్బంది, తొరం తేజ, వెంకన్న, రాము, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి అడిగితే... పోలీసులకు పట్టిస్తానని డిటి బెదిరింపులు

- మూడు సంవత్సరాల క్రితం మంజూరైన చెక్కు
- పొంతన లేని సమాధానం చెబుతున్న రెవెన్యూ
- అడిగితే బెదిరిస్తున్న డిప్యూటీ తహసిల్దార్
- జిల్లా అధికారులకు ఫిర్యాదు



**భద్రాద్రికొత్తగూడెం, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం వారు. దారి మళ్లించిన కళ్యాణ లక్ష్మి చెక్కు విషయంపై కంప్లైంట్ చేసిన మాచర్ల విజయకుమార్. నిరుపేద కుటుంబికురాలైన కరకపల్లి జ్యోతి. తన కుమార్తె కరకపల్లి కిరణ్మయి కి 2022సంవత్సరంలో వివాహం చేసి కళ్యాణ లక్ష్మికి సంబంధించిన అన్ని పత్రాలతో ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. రేపు మాపు అంటూ నేటికీ మూడు సంవత్సరాలు కావోస్తున్న అధికారులు తిప్పించుకోవడమే కాకుండా. ఆఫీసులో ఎవరిని అడిగినా పొంతనలేని సమాధానం చెప్పడంతో, విసిగిన దరఖాస్తుదారుడు నేరుగా స్థానిక ఇల్లందు డి.టి (డిప్యూటీ తాసిల్దార్) ని కళ్యాణ లక్ష్మి చెక్కు విషయమై అడగగా, అతను కోపంగా దరఖాస్తుదారులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటూ బెదిరింపులకు గురి చేశారని తెలిపారు. ప్రజలు కట్టే పనులతో జీతాలు తీసుకుంటూ ఫ్యాన్ల కింద కూర్చొని లక్ష 16 వేల చెక్కు ఎలా మిస్సయిందంటూ దరఖాస్తు దారులు ఆరోపించారు. ప్రతి సంవత్సరం జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ అధికారులంటూ జనవరి 26కు. ఆగస్టు 15కు ప్రశంస పత్రాలు. అవార్డులు అందుకోవడమే కాదు ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయాలంటూ ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల నిధులను ప్రజలకు అందకుండా చేస్తున్న అధికారులపై చర్యలు చేపట్టి. ప్రజల పట్ల అమర్యాదగా నడుచుకుంటూ ఇబ్బందులకు గురి చేసే అధికారుల పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు,

## ఉప్పల్ లో సన్ రైజర్స్ మ్యాచ్‌లు

### మార్చి 23 నుండి పోటీలు ప్రారంభం

**ఉప్పల్, ఫిబ్రవరి 18(నిఘా న్యూస్):** మార్చి 23న ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ తో సన్ రైజర్స్ హైదరాబాద్ తన పోరాటాన్ని ప్రారంభించనుంది. వరుసగా లఖ్ నవూ సూపర్ జెయింట్స్ (మార్చి 27), గుజరాత్ టైటాన్స్ (ఏప్రిల్ 6), పంజాబ్ కింగ్స్ (ఏప్రిల్ 12), ముంబయి ఇండియన్స్ (ఏప్రిల్ 23), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 5), కోల్కతా (మే 10)లతో సొంతగడ్డపై హైదరాబాద్ తలపడనుంది. అయితే చెన్నై సూపర్ కింగ్స్, బెంగళూరుతో సొంతగడ్డపై మ్యాచ్ లు లేకపోవడం హైద రాబాద్ అభిమానుల్ని తీవ్ర నిరాశకు గురిచేసేదే. ఐపీఎల్లోని పది జట్లు లీగ్ దశలో ఒక్కోటి 14 మ్యాచ్ లు ఆడతాయి. సొంతగడ్డపై. ప్రత్యర్థి వేదికపై ఏడేసి మ్యాచ్‌లో బరిలో దిగుతుంది.

## ఏసీబీకి చిక్కిన సిఐ చంద్రశేఖర్




**నారాయణపేట, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ మహబూబ్ నగర్ కు చెందిన సంధ్య వెంకట్రావు అనే వ్యక్తి నుండి 20 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు దొరికిన మక్తల్ సిఐ చంద్రశేఖర్ ఇద్దరు కానిస్టేబుల్ సింగ సాని శివ, నరసింహులును అదుపులోకి తీసుకున్న ఏ సి బి డిఎస్పి సిహెచ్ బాలకృష్ణ.

## చత్తీస్గడ్ బంద్‌తో ఆంధ్రాలో హై అలర్ట్



**చింతూరు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** ఈనెల 9వ తేదీన బీజాపూర్ లో జరిగిన ఎన్కౌంటర్‌కు నిరసనగా చత్తీస్గడ్‌లో మావోయిస్టులు మంగళవారం సంపూర్ణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో చింతూరు, ఎటపాక, కూనవరం, విఆర్ పురం మండలాల్లో పోలీసులు పోలీస్ స్టేషన్ పరిధిలో అలెర్ట్ అయ్యారు. చింతూరు మండలంలో సీఐ తెల్లం దుర్గాప్రసాద్ సూచనల మేరకు ఎస్ఐ రమేష్ మావోయిస్టుల బంద్ సందర్భంగా ఒరిస్సా నుండి, చతిస్గడ్ నుండి వచ్చి వెళ్లే వాహనాలను విస్తృతంగా తనఖీలు చేపట్టారు. అనుమానీతుల వేలి ముద్రల ద్వారా చెక్ చేసుకున్నారు. బాంబింగ్ స్క్వాడ్ సిబ్బందితో ప్రత్యేక జాగిలాలతో ప్రతి వంతెన వద్ద, ప్రతి వాహనాన్ని తనిఖీలు నిర్వహించారు.బందు దృష్ట్యా భద్రాచలంవైపు వెళ్లాల్సిన వాహనాలను మంగళ, బుధవారాల్లో రాత్రిళ్ళు కూనవరం మీదుగా వాహనాలను మళ్లిస్తున్నట్లు తెలిపారు. అలాగే చింతూరు నుండి పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా నడుస్తున్న అల్లిగూడెం ఆర్టీసీ బస్సును రద్దు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది,సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## మల్కా కొమురయ్యను గెలిపిస్తే...

# బీసీ వాదం బల పడుతుంది

- బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి బిసి సంఘాల మద్దతు
- మహేందర్ రెడ్డిని గెలిపిస్తే బీసీ వాదం బలహీన పడుతుంది
- బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు బీసీ సంఘాల మద్దతు ఇప్పటికే బీసీ ఉపాధ్యాయ సంఘం మద్దతు తెలిపిన విషయం తెలిసిందే తాజాగా బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మంగళవారం కరీంనగర్ లో మల్క కొమరయ్యను కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లీన్ ఇమేజ్ ఉన్నటువంటి మచ్చలేని మనిషి మల్క కొమరన్నను ఈసారి చట్టసభలకు పంపిస్తే బీసీ వాదం బలపడుతుందని కొమరన్న గెలిస్తే బీసీలందరు గెలిచినట్టే అని తద్వారా బీసీల రాజ్యాధికారం త్వరలో వస్తుందని 2028 ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్ అని ఖచ్చితంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు రాజకీయాలకు సంఘాలకు అతీతంగా మల్క కొమరన్నకు మద్దతు తెలిపితే బీసీ బిడ్డ చట్టసభల్లో పోతే మన బీసీల సమస్యలు గానీ అటు ఉపాధ్యాయుల సమస్యలు గాని బలంగా వినిపించే అవకాశం ఉందని ప్రశ్నించే గొంతుక మల్క కొమరన్న. బీసీలు ఈసారి అవకాశం ఇవ్వాలని అలా కాకుండా వంగ మహేందర్ రెడ్డిని గెలిపిస్తే బీసీ వాదం బలం కోల్పోతుందని అతని గెలిస్తే మళ్ళీ అధికార పార్టీలోకి వెళ్తాడని ప్రశ్నించే గొంతుక కాదని అలా జరగకుండా ఉండాలంటే బీసీలంతా ఐక్యమై కొమరన్నకు భారీ మెజార్టీ ఇచ్చి చట్టసభలకు పంపాలని బీసీ లందరికీ విజ్ఞప్తి చేశారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య



మాట్లాడుతూ రోజురోజుకి తనకు మద్దతు పెరుగుతుందని పిఆర్టియును నమ్మే పరిస్థితి ఇప్పుడు లేదని ఎందుకంటే దాంట్లోనే నాలుగైదు వర్గాలు అయ్యాయని తాజాగా బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తన బృందంతో కలిసి మద్దతివ్వడం సంతోషకరమని ఖచ్చితంగా మీ నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు. అవకాశం కల్పించి చట్ట సభకు పంపిస్తే సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తానని, నిత్యం అందుబాటులో ఉంటానని తనకు ప్రకటించారు. మద్దతు ప్రకటించిన వారందరికీ మల్క కొమరయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## మార్చి 2 నుంచి రంజాన్ నెల ప్రారంభం

- ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్
- వీధిలైట్లు ట్రాఫిక్ నియంత్రణ రహదారుల మరమ్మతులు చేయించాలి
- అర్ధరాత్రి వరకు షాపింగ్ చేసుకునే సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేల వినతి
- హాజరైన అన్ని విభాగాల అధికారులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** మార్చ్ రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జీహెచ్ ఎంసీ పోలీస్ వాటర్ వర్క్స్ ఎలక్ట్రిసిటీ ఆర్ అండ్ బి ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. సమావేశంలో రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యల పై దిశా నిర్దేశం చేశారు. జీహెచ్ఎంసీ రంజాన్ నెలలో నగరంలో పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. మసీదు ఈద్గా ల వద్ద ప్రత్యేక శానిటేషన్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీధి దీపాలు మరమత్తులు, తాత్కాలిక లైట్ ల ఏర్పాటు చేస్తామని జీహెచ్ ఎంసీ కమిషనర్ తెలిపారు. అన్ని డిపార్ట్మెంట్స్ ను కలిపి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించి సమన్వయం చేస్తున్నామని తెలిపారు. మసీదుల వద్ద ఈద్గల వద్ద విద్యుత్ ఎమర్జెన్సీ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముస్లిం ఉద్యోగులకు సాయంత్రం నాలుగు గంటలకే విధులు ముగించేలా ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని జెఏడి అధికారులు తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షాపింగ్ చేసుకోవడానికి ట్రాఫిక్ ను నియంత్రిస్తూ అర్ధరాత్రి వరకు వీధి వ్యాపారాలు కొనసాగించడానికి అనుమతించాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, తెలంగాణ మైనారిటీ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీ తౌసిఫ్ ఇక్బాల్, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఫహీం ఖురేషి మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వైస్ చైర్మన్, తెలంగాణ వక్ఫ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియబని, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెతుల్లా కొత్వాల్, మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ హందాన్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి వివిధ అధికారులు పాల్గొన్నారు.

## మర్డర్ కేసులో 17 మందికి యావజ్జీవ శిక్ష

### కుటుంబ సభ్యుల రోధనలతో దద్దరిల్లిన కోర్ట్ ఆవరణ



**అడ్డగూడూరు, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని అజీంపేట గ్రామంలో జరిగిన హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్ట్‌లో 18మందికి జీవిత ఖైదు విదిస్తూ కోర్ట్ తీర్పు విధించారు.అప్పటి నుండి కోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నది.కాగా మంగళవారం కేసు ఫైనలకు వచ్చింది. అజీంపేట గ్రామంలో 2017పాత కక్షలతో దసరా రోజున బట్ట లింగయ్య దాడి చేసి, హత్య చేసిన సంఘటనలో 18మందిపై కేసు నమోదు అయ్యింది. మంగళవారం కోర్ట్ తీర్పును ఇవ్వడం జరిగింది. ఈ తీర్పులో లింగయ్యను కొట్టి చంపిన కేసులో 18మంది నిందితుల్లో ఒకరు చనిపోగా, 17మందికి జీవిత ఖైదు, ఒక్కొక్కరికి 6వేల రూపాయలు జరిమానా కోర్ట్ విధించింది.పూర్తి సాక్షాదరాలను పోలీసులు కోర్టులో ప్రవేశ పెట్టగా న్యాయమూర్తి రోజారమణి, 17మందికి యావజ్జివా కారాగార శిక్ష విధించారు. జడ్జిమెంట్ అనంతరం దోషులు, వాళ్ళ కోసం వచ్చిన కుటుంబ సభ్యులు రోధనలతో కోర్టు ఆవరణ దద్దరిల్లిపోయింది. నల్గొండట్రాఫిక్ సీఐ రాజు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై విజయ, బందోబస్త్ మధ్య దోషులను జైలుకు పంపించారు. తీర్పు వెలువడిన తరువాత అజీంపేట గ్రామంలో పోలీస్ భారీ బందోబస్త్ ఏర్పాటు చేసారు. బందోబస్తును చౌటుప్పల్ ఏసిపి మధు సుధన్ రెడ్డి పర్యవేక్షించారు.

## మాజీ సర్పంచ్ కనుసైగలతో పోలీసుల థర్డ్ డిగ్రీ

- కుటుంబ సభ్యులతో కలిసి బాధితుడు రోడ్డుపై ధర్నా
- బాధితునికి మద్దతు తెలిపిన ముదిరాజులు, ప్రతిపక్ష నాయకులు
- ఎస్సై పై చర్యలు తీసుకోవాలని బాధితుడి డిమాండ్



**మద్దూర్, ఫిబ్రవరి 18 (నిఘా న్యూస్):** తన తల్లి అటెండర్ పని చేసిన జీతం పైసలు అడుగుతే ఎస్సై కి చెప్పి చిత్రహింసలు పెటించాడో మాజీ సర్పంచ్.వివరాల్లోకి వెళితే నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన కావలి భీమమ్మ తన కోడలు కవిత గత ఐదు నెలల కింద అనారోగ్యంతో చనిపోవడంతో ప్రభుత్వ స్కూల్‌లో అటెండర్‌గా పని చేస్తున్న ఆమె డ్యూటీని అనంతరం భీమమ్మ చేస్తున్నది. ఐతే గత మూడు నెలల జీతం డబ్బులు తొమ్మిది వేలను తీసుకునేందుకు ఈ నెల 17న భీమమ్మ టీచర్ రజిత వద్దకు వెళ్ళింది. ఆమే సంతకం చేసి స్కూల్ చైర్మన్ చిన్న వెంకటమ్మ వద్దకు వెళ్ళమని చెప్పింది. చైర్మన్ వద్దకు వెళ్ళిసంతకం చెయ్యమని అడిగింది. ఆమె మాజీ సర్పంచ్ రమేశ్ రెడ్డి చెపితేనే చేస్తానని చెప్పింది.

ఆయన వద్దకు వెళ్ళగా నేను చెప్పినట్టు చేస్తేనే సంతకం పెట్టిస్తానని నీ కొడుకును నా వెంట తిరిగి నా చాకిరి చేసి నా కాళ్ళ దగ్గర పడి ఉండమను అప్పుడే చెప్తానని బెదిరింపులకు దిగాడు.దీంతో ఆమె చేసేది లేక తన కొడుకు కావలి ఎల్లప్పకు చెప్పింది. అతను వెళ్ళి మాజీ సర్పంచ్‌ను నాకున్న నలుగురు కూతుళ్ళను పోషించాలి.కూలి చేసుకుంటే కుటుంభం గడవడం లేదని సంతకం చేయ్యమని చైర్మన్ తో వేడుకున్నాడు ఎంత బతిమిలాడినా ఆమె చెయ్యక పోగా మాజీ సర్పంచ్ కు ఫోన్ చేసింది. నీకు బలుపు ఎక్కువైంది నా పార్టీ వాడివా నా ఊర్లో నేను చెప్పిందే వేదం లేదా నిన్ను చూస్తా అంటూ ఫోన్ కట్ చేశాడు .స్కూల్ లో గొడవకు దిగాడంటూ వెంటనే ఎస్సై విజయ్ కుమార్ కు ఫోన్ చేశాడు. ఎస్సై ఎలాంటి విచారణ చెయ్యకుండ పోలిస్ లతో పీఎస్ కు పిలిపించి దురుసుగా మాట్లాడి ఎల్లప్ప పై థర్డ్ డిగ్రీ ప్రయోగించాడని బాధితుడు



మీడియా ముందు బోరున ఏడ్చాడు.

మళ్ళీ కోస్గి పీఎస్‌కు తీసుకెళ్ళి అక్కడ కూడా కాళ్ళపై నిలబెట్టి ఎస్సై బూటు కాలుతో తన్నుతూ చిత్రహింసలు పెట్టి కొట్టాడని బాధితుడు ఎల్లప్ప తన గోడును ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలిసిన మండల ముదిరాజ్ సంఘం సభ్యులు,ప్రతి పక్ష పార్టీల నేతలు పీఎస్ ముందు బాధితుడు, కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేశారు.కాంగ్రెస్ లీడర్లకు, కార్యకర్తలకు అధికార దుర్వినియోగం ఎక్కువైందని కళ్ళు నెత్తికెక్కి బీదొల్లు కానోస్తలేరని ప్రతిపక్ష నాయకులు మండిపడ్డారు. వారు చేతుల్లో కీలు బొమ్మలుగా మారిన పోలీసుల దాష్టికం శాశ్వతం కాదని ఎస్సై విజయ కుమార్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చెయ్యాలని, బాధితుడు తరపున ప్రతిపక్ష నాయకులు, ముదిరాజ్ నాయకులు, డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సై పై సీఐ సైదులకు పిర్యాదును అందజేశారు.

## బతుకమ్మ కుంటకు ప్రాణం పోసిన హైడ్రా

- మోకాలి లోతుకే ఉప్పొంగిన గంగమ్మ తల్లి
- హైడ్రా తవ్వకాల్లో బయట పడిన బతుకమ్మ కుంట




**అంబర్‌పేట, ఫిబ్రవరి18 (నిఘా న్యూస్):** అంబర్ పేట గ్రామంలోని బతుకమ్మ కుంట బతికే ఉంది. మోకాలు లోతు మట్టి తీయగానే బిరబిరా గంగమ్మ తల్లి బయటకొచ్చింది. ఆ నీటిని చూసిన స్థానికుల్లో ఆనందం పెల్లుబికింది. బతుకమ్మ కుంట కాదు, ఇది మా స్థలమంటూ ఇప్పటివరకూ నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అంటూ అంబర్ పేట గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కబ్జాల చెరలో ఆనవాళ్లను కోల్పోయిన బతుకమ్మ కుంటకు ప్రాణం పోయమని స్థానికులు హైడ్రాను ఆశ్రయించిన విషయం విధితమే. దీంతో హైడ్రా అక్కడ పనులను ప్రారంభించి పొదలను తొలగించి తవ్వకాలు చేపట్టింది దీంతో స్వచ్ఛమైన గంగమ్మ తల్లి హైడ్రా అధికారులకు స్వాగతం పలికింది. మంగళవారం మోకాలు లోతు మట్టిని తీయగానే గంగమ్మ ఉబికి వచ్చింది. దశాబ్దాలుగా నింపిన మట్టిని మొత్తం తొలగిస్తే బతుకమ్మ కుంట చెరువు గతంలో మాదిరిగానే స్వచ్ఛమైన నీటితో కళకళలాడుతుందని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా బతుకమ్మ కుంట స్థలం తనదంటూ బిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా కింది కోర్టుకు వెళ్లాలని సూచించిన విషయం విధితమే. ఈ క్రమంలోనే హైడ్రా అక్కడ పనులను ముమ్మరంగా చేపట్టింది.

### బతుకమ్మ కుంట చరిత్ర

అంబర్‌పేట మండలంలోని బాగ్ అంబర్‌పేట్ సర్వే నంబరు 563లో 1962 -63 లెక్కల ప్రకారం మొత్తం 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట చెరువు ఉంది. బఫర్ జోన్‌తో కలిపి మొత్తం వైశాల్యం 16.13 ఎకరాల విస్తీర్ణం అని సర్వే అధికారులు తేల్చారు. తాజా సర్వే ప్రకారం అక్కడ మిగిలిన భూమి కేవలం 5.15 ఎకరాల విస్తీర్ణం మాత్రమే ప్రస్తుతతం మిగిలి ఉన్న 5.15 ఎకరాల విస్తీర్ణంలోనే బతుకమ్మ కుంటను పునరుద్ధరించేందుకు హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అక్కడ నివాసం ఉంటున్న వారికి ఎలాంటి ముప్పు లేకుండా చెరువు తవ్వకానికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారు.

ఒకప్పటి ఎర్రకుంటనే కాలక్రమంలో బతుకమ్మ కుంటగా మారిందని ఇక్కడి పెద్దమనుషులు చెబుతున్నారు. రెవెన్యూ రికార్డులు కూడా ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. కాలక్రమంలో బతుకమ్మ కుంటలో చెత్త, నిర్మాణ వ్యర్థాలు పోయడంతో చెరువు ఆనవాళ్లు కోల్పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మ కుంట చుట్టూ హైడ్రాధికారులు సుందరీకరణ పనులు చేపట్టి అభివృద్ధి పరిచితే, బతుకమ్మ కుంటలో నీటితో కళకళలాడితే పరిసర ప్రాంతల్లో పర్యావరణం, భూగర్భ జలాల పెరుగుదలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడనుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## అరాచక గ్రహాధిపతి జగన్ రెడ్డి

- నేరాలు ఒప్పుకున్న వంశీకి జగన్ మద్దతు తెలపడం దారుణం
- తెలుగుదేశంబిసి విభాగం నేతలు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి18 (నిఘా న్యూస్):** శాంతి, సంక్షేమం, అభివృద్ధి అనే వాటికి ఆమడంత దూరంలో ఉంటూ దాడులు, దౌర్జన్యాలకు గట్టి మద్దతుదారుగా నిలిచే అరాచక గ్రహాధిపతి జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు ఆరోపించారు. దేశం కోసం,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా ఉద్యమాలు, పోరాటాలు చేసే వాళ్ళకంటే, గుండాగిరి, దాదాగిరి, హత్యలు, మానభంగాలకు, భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే రాజకీయ నేరస్థులంటేనే జగన్మోహన్ రెడ్డికి అత్యంత ముద్దు అని ఎద్దేవా చేశారు. దళిత యువకుడు సత్యవర్ధన్ ను వంశీ ఎందుకు కిడ్నాప్ చేశాడు. వంశీ నిజంగా తప్పు చేయకపోతే సత్యవర్ధన్ ను ఎందుకు బెదిరించాడు. ఏ తప్పూ చేయకపోతే గన్నవరం పార్టీ ఆఫీసుపై దాడి చేపించింది నేనే అని వంశీ ఎందుకు ఒప్పుకున్నాడు. ఈ జన్మకు కనీసం ఒక్కసారి కూడా నిజం చెప్పవా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన సీసీ టీవీ ఫుటేజీలు ఉన్నా, గన్నవరం పార్టీ కార్యాయలయంపై వంశీ సైకో గ్యాంగ్ దాడిచేసిన వీడియోలు ఉన్నా,పై దాడులు నేనే చేయించాను ఏం పీక్కుంటారో పీక్కోండి అని వంశీ చెప్పిన వీడియోలు ఉన్నా,ఇవేవీ జగన్ కంటికి ఎందుకు కనబడవు అని ప్రశ్నించారు. నిజం అంటే నచ్చని జగన్ బ్రతుకంతా అబద్దాలే అని ఎద్దేవా చేశారు. సజ్జల ఇచ్చిన స్క్రిప్ట్ చూసి కూడా సరిగా చదవలేక, నోరు తిరగని జగన్ రెడ్డికి ఇంకో నోరు తిరగని, తెలుగు అక్షరాలు సరిగా పలకని అవినాష్ సాయం చేయడం చూస్తుంటే జాలిగా ఉందని, కాబట్టి జగన్ రెడ్డి తన మానసిక ఆరోగ్యం బాగు చేసుకోవడానికి ట్రీట్మెంట్ తీసుకోవడం అత్యవసరం అని సూచించారు. గతంలో జగన్ చెప్తేనే గోరంట్ల, అనంతబాబు తదితరులు బట్టలు ఊడదీసి అంగాంగ ప్రదర్శన చేశారా, ప్రతీ సారీ బట్టలు ఊడదీస్తా అని మాట్లాడుతున్న జగన్ రెడ్డి, మానసిక స్థితిని అనుభవజ్ఞులైన వైద్యుల చేత పరీక్ష చేయించి బాగు చేయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పులివెందుల ప్రజానీకం తరపున విన్నవిస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకుడు మణి, కుమార్, శివ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com